

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

నిబద్ధతతో కూడిన కథనం కోసం

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 03-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 189 రూ॥ 6.00





భీఖే ఎడిటర్

కట్టా రాఘవేందర్ రావ్

9063524136, 9908658888

ఆదిలాబాద్ లో అడ్డూ అదుపు లేకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు?

రిజిస్ట్రార్లకు అంతులేని సంపాదన?



- ఏసిబి కూడా పెద్దగా దృష్టి పెట్టడం లేదు?
- రిజిస్ట్రేషన్ శాఖ తీరు మారడం లేదు?
- ఆరు నెలలుగా రిజిస్ట్రేషన్ శాఖ మీద ఏసిబి దాడులు జరగడం లేదు?
- ఒకప్పుడు ఆదిలాబాద్ భూముల ధరలు తక్కువ?
- ఇప్పుడు రంగారెడ్డి జిల్లాను మించిన భూముల ధరలు?
- రంగారెడ్డి కి మించి ఆదిలాబాద్ లో అక్రమ రిజిస్ట్రేషన్లు?
- ఒక్కో రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు పదుల సంఖ్యలో డాక్యు మెంట్ రైటర్లు?



- హైదరాబాద్ కు దూరం అడిగే వారుండరనే రిజిస్ట్రార్ల ధైర్యం?
- అక్రమార్కులకు ఎలాంటి భూములైనా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు?
- రియల్ వ్యాపారులు ఇష్టానుసారం వెంచర్లు చేస్తున్నారు?
- ప్రభుత్వ భూములు కాజేస్తున్నారు.. రియల్ దందా సాగిస్తున్నారు?
- రిజిస్ట్రార్లు దర్జాగా రియల్ మాఫియా కు సహకరిస్తున్నారు?
- అక్రమ రిజిస్ట్రేషన్ల మీద ప్రజా సంఘాలు గ్రీవెన్స్ లో కూడా అనేక పిర్యాదులు చేశాయి?
- అక్రమ రిజిస్ట్రేషన్ల మీద అనేక ఆరోపణలు వున్నాయి?
- ఆరు నెలల క్రితం వరకు రిజిస్ట్రేషన్ శాఖలో కొంత అవినీతి తగ్గుముఖం పట్టింది?
- మంత్రి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరికలకు భయపడ్డారు?
- మళ్ళీ ఇప్పుడు రిజిస్ట్రార్లు రెచ్చిపోతున్నారు?
- ఆదిలాబాద్ జిల్లాలో మాత్రం అవినీతి ఓ రేంజ్ కి చేరింది?

హైదరాబాద్, నేటిధాత్రి:

అదో మారు మూల జిల్లా అనుకుంటాం...ఎటు చూసినా విసిరేయబడ్డ ప్రాంతంగా వుంటుందనుకుంటాం...తెలంగాణలో హైదరాబాద్‌కైనా, అటు మహారాష్ట్రలోని పెద్ద పెద్ద నగారాలకు దూరంగా, ఎటు చూసిన అటవీ ప్రాంతం అక్కడేముంటుంది లే అనుకుంటాం!! అక్కడ భూములెక్కడివి? అమ్ముకునే వెసులుబాటు ఎకడిది? రిజిస్ట్రేషన్లకు అవకాశమెక్కడిది? అనుకుంటుంటాం!! కాని రిజిస్ట్రార్లు తల్చుకుంటే ఏ భూమినైనా బంగారం చేయగలరు. రియల్ వ్యాపారానికి అనుకూలంగా మల్చగలరు? అక్రమార్కులకు అండగా నిలవగలరు? ప్రభుత్వ భూములను కూడా రిజిస్ట్రేషన్ చేయగలరు? ఆఖరుకు అటవీ భూములను కూడా ప్రైవేటు పరం చేయగలరని ఎవరైనా అనుకుంటారా? అందుకే రిజిస్ట్రార్లు గుట్టు చప్పుడు కాకుండా అన్ని రిజిస్ట్రేషన్లు చేయగలరు? రంగారెడ్డి లాంటి జిల్లాను మించిన ఖరీదైన భూములుగా ప్రభుత్వ భూములు ప్రైవేటు పరం చేసి, వ్యాపారులకు అండగా నిలవగలరు? అని నిరూపిస్తున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లాలో రియల్ వ్యాపారం రంగారెడ్డి జిల్లాను మించి జరుగుతోందని తెలిస్తే ఆశ్చర్యపోతారు? రిజిస్ట్రార్లు తమకు అంతులేని సంపాదన కూడా సృష్టించుకుంటున్నారు. రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. రియల్ వ్యాపారులు దందా చేస్తున్నారు..సరే ధరలు ఎలా వుంటాయనే ఆలోచన ఎవరికీ అవసరం లేదు? రంగారెడ్డి జిల్లాను మించిన ధరలకు రియల్ వ్యాపారులు ప్లాట్ల విక్రయాలు సాగిస్తున్నారు. ఇప్పటికీ ఆదిలాబాద్ జిల్లాలో ఏం జరుగుతోందన్నది పెద్దగా బైటకు రాదు. కనీసం అక్కడేం జరుగుతుందనేది జిల్లాలు కొత్తగా ఏర్పాకుముందు ఎలాంటి విషయాలు వెలుగులోకి వచ్చేవి కాదు. కాని ఇప్పుడు కొత్త జిల్లాల ఏర్పాటుతో కొంత సమాచారం వెలువుడుతోంది. అయినా ఆదిలాబాద్ జిల్లాలో జరిగే అన్యాయాలు, అక్రమాలు,ముఖ్యంగా రెవిన్యూ,రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి కార్యకాపాలు ఇప్పటికీ పెద్దగా వెలుగులోకి రాకపోవడం గమనార్హమనే చెప్పాలి. ఈ మధ్య ఆరు నెలల కాలంగా ఏసిబి కూడా రిజిస్ట్రేషన్ల శాఖ మీద పెద్దగా దృష్టిపెట్టడం లేదు. ఇది కూడా ఆదిలాబాద్ జిల్లాలో వున్న రిజిస్ట్రేషన్ల శాఖ అదికారులకు కలిసి వచ్చినట్లు వుంది. అందుకే ఇష్టాను సారం అక్రమ రిజిస్రేషన్లు సాగుతున్నాయి. నిజమైన రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగితే ఎవరో ఒకరు ప్రశ్నిస్తారు? రిజిస్ట్రేషన్లకు లంచాలెందుకు ఇవ్వాలని నిలదీస్తారు. నిజమైన రిజిస్ట్రేషన్లు తగ్గి, అక్రమ రిజిస్ట్రేషన్లు పెరగడంతో రియల్ వ్యాపారులు, రిజిస్ట్రేషన్ అధికారులు కుమ్మక్కై పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లు రిజిస్రేషన్లు కానిస్తున్నారు. జిల్లా స్థాయి నుంచి కింది స్థాయి వరకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు గుట్టు చప్పుడు కాకుండా పూర్తి చేస్తున్నారు. అటు అక్రమార్కులకు మేలు జరుగుతోంది. ఇటు రిజిస్రేషన్ శాఖ అదికారులకు అంతులేని సంపాదన చేరుతోంది. ఒకప్పుడు ఆదిలాబాద్ జిల్లాలో ఎటు చూసినా భూముల ధరలు చాలా తక్కువ. పైగా ఆదిలాబాద్ జిల్లా లో వున్న వాళ్లు కూడా కాస్తో కూస్తో స్థలం కొనాలనుకున్నా పొరుగు జిల్లాల్లోనో, లేక హైదరాబాద్‌లోనో కొనుక్కునే వారు. కాని ఇప్పుడు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను మించి ధరలు ఆదిలాబాద్‌లో పలుకుతుండడంతో కొనుగోలు దారులు కొంటున్నారు. కాని మోసాపోతామని తెలుసుకోలేకపోతున్నారు. రియల్ వ్యాపారాల మీద అవగాహన వున్న వాళ్లు కూడా సమీపంలోనే స్థలాలు దొరుకుతున్నాయి కదా? అని కొనుగోలు చేస్తున్నారు. అలా వెంచర్లు చేసిన రియల్ వ్యాపారుల్లో పది శాతం మాత్రమే నిజమైన భూములున్నాయని అంటున్నారు. మిగతా వెంచర్లన్నీ అయితే ప్రభుత్వ భూములు, అసైండ్ భూములు, ఆఖరుకు అటవీ భూముల్లో కూడా రియల్ వ్యాపారాలు సాగిస్తున్నారు. అందుకు రిజిస్ట్రేషన్ శాఖ అదికారులు కళ్లు మూసుకొని సహకరిస్తున్నారు. నిజానికి ఆదిలాబాద్ జిల్లాలో ఏది అటవీ భూమి, ఏది ప్రభుత్వ భూమి, ఏది అసైండ్ భూమి అనేది అదికారులకే పూర్తి స్థాయిలో అవగాహన వుండదు. ఎవరైనా పిర్యాధు చేసినా పట్టించుకునే నాధుడు వుండరు. అందువల్ల రియల్ వ్యాపారులు రెచ్చిపోతున్నారు. రిజిస్ట్రేషన్ అదికారులు సహాకరిస్తున్నారు. నిత్యం రికార్డు స్థాయిలో అక్రమ రిజిస్రేషన్లు సాగుతున్నట్లు సమాచారం? రంగారెడ్డి జిల్లాను మించిన రిజిస్రేషన్లు ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్నాయనే సమాచారం విస్తుగొలుపుతోంది. దీనంతటికీ రిజిస్ట్రేషన్ శాఖ అదికారులే కారణమనే ఆరోపణలు అనేకం వున్నాయి. అక్రమ వెంచర్లను అడ్డుకోవాల్సిన రిజిస్ట్రార్లు, రియల్ వ్యాపారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. అయినా పట్టించుకునే నాధుడు లేకుండాపోయారు. అయితే ఈ విషయాలు బైటకు పొక్కకుండా కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. జిల్లాలో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్ల మీద ప్రజా సంఘాలు భగ్గుమంటున్నాయి. రిజిస్ట్రేషన్ శాఖ అదికారులు అవినీతి మత్తులో మునిగిపోయారని ఆరోపణలున్నాయి. జిల్లాలో ఆరేడు నెలల్లో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని ప్రజా సంఘాలు గొంతెత్తి అరుస్తున్నాయి. ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ రిజిస్ట్రేషన్లపై పలు ప్రజాసంఘాలు గ్రీవెన్స్‌లో కూడా పిర్యాధులు చేసినట్లు సమాచారం. అయినా అదికారులు కదలడం లేదంటున్నారు. ఏసిబి అదికారులు కూడా పట్టించుకోవడం లేదని ప్రజా సంఘాలు వాపోతున్నాయి. ఆరు నెలల క్రితం వరకు రిజిస్ట్రేషన్‌శాఖలో అవినీతి తగ్గిందనే వార్తలు వచ్చాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎక్కువగా దృష్టిపెట్టినంత కాలం అవినీతి కొంత ఆగిపోయింది. మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పని ఒత్తిడిలోనూ, ఇతర ప్రభుత్వ పథకాల అమలలో బిజీగా వుండడంతో రిజిస్ట్రేషన్ అదికారులు ఇదే సమయం అనుకుంటున్నట్లున్నారు. గత ఆరు నెలల క్రితం వరకు మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పదే పదే హెచ్చరికలు జారీ చేస్తూ వచ్చేవారు. అప్పుడు భయంతో రిజిస్ట్రార్లు పనిచేశారు. ఇప్పుడు మళ్లీ రిజిస్ట్రార్లు రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో మాత్రం పెద్దఎత్తున అక్రమ రిజిస్ట్రేషన్లు సాగిస్తున్నారు. తెలంగాణలోని ఇతర జిల్లాలకు మించి ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ రిజిస్రేషన్లు సాగిస్తూ, అవినీతిని రిజిస్ట్రేషన్ శాఖలో ఓ రెంజ్‌కు పెంచుకున్నారని సమాచారం!!

ఓ వైపు ఏసిబి పెద్దగా దృష్టిపెట్టకపోవడం, మరో వైపు ప్రభుత్వం ఉదాసీనంగా వుండడాన్ని రిజిస్ట్రార్లు అసులుగా తీసుకుంటున్నారు. తమపై ఒత్తిడి లేనప్పుడే పనులు పూర్తి చేసుకోవాలన్నట్లు అక్రమ రియల్ వ్యాపారులను రిజిస్ట్రార్లే ప్రోత్సహిస్తున్నట్లు కూడా ఆదిలాబాద్ జిల్లాలో చెప్పుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో చూద్దాం!!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



నిజాన్ని నిర్భయంగా నిష్పక్షపాతంగా

22ND ANNIVERSARY

నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

వసంతాల ఆవిర్భావం 2004-2026



మంగళవారం 03-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 189 రూ॥ 6.00



- స్థానిక ఎన్నికల్లో హింస, భౌతికదాడులు
- చివరకు సుప్రీంకోర్టుకు వెళ్లిన వైనం
- దాడులకు కారణం మీరంటే మీరని విమర్శలు
- 63% మందిని నామినేషన్లు వేయనివ్వలేదు: వైఎస్సార్సీపీ
- అడ్డుకున్నారనడం అబద్ధం: చంద్రబాబు
- అధికారపార్టీకి వంతపాడుతున్న పోలీసులు
- హింసారాజకీయాలకు తోడు అర్నబ్ తుపాను ప్రభావం
- రాజకీయ సుడిగుండంలో సామాన్యుల బతుకులు ఆగమాగం

ఆంధ్రప్రదేశ్‌లో అరాచక రాజకీయాలు



హైదరాబాద్, నేటిధాత్రి:

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల (పట్టణ స్థానిక సంస్థలు, మరియు గ్రామీణ పరిధుల జెడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతలు, భౌతిక దాడులు మరియు దేశ అత్యున్నత న్యాయస్థానం వరకు వెళ్లిన వివాదాలతో తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపింది. అభ్యర్థులను అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చింపివేయడం వంటి పరిణామాలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించాయి.నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైన అక్టోబర్ 16 నుండి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఘర్షణలు చోటుచేసుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్‌ఆఫ్ పోలీస్ (డీజీపీ) హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించిన వివరాల ప్రకారం, నామినేషన్ల ప్రక్రియలో రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో కనీసం 31 ఎన్నికల సంబంధిత హింసాత్మక ఘటనలు నమోదయ్యాయి. ఇందులో 22 ఘటనలు నేరుగా భౌతిక దాడులు, ఘర్షణలకు సంబంధించినవి కాగా, 9 ఘటనలు నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కోవడం లేదా చింపివేయడానికి సంబం ధించినవి. ముఖ్యంగా రాయలసీమ మరియు పల్నాడు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు ఎక్కువగా కనిపిం చాయి. పుంగనూరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై రాళ్లు, కర్రలతో దాడి జరిగింది. రాయచోటిలో ప్రత్యర్థి వర్గాల మధ్య జరిగిన ఘర్షణల్లో పలు వాహనాలకు నిప్పు పెట్టారు. తాడిపత్రి, తిరుపతి, కడప, ధర్మవరం, ఆళ్లగడ్డ మరియు గుత్తి పరిసరాల్లో కూడా తీవ్ర ఘర్షణలు వెలుగుచూశాయి.చిత్తూరు, ధర్మవరం వంటి ప్రాంతాలలో కొందరు మహిళా అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తుండగా, వారి చేతుల్లోని నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కుని చింపేస్తున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. జమ్మల మడుగులో ఒక మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిపై పోలీసు అధికారి ఒకరు తుపాకీ గురిపెట్టారనే ఆరోపణలు కూడా వచ్చాయి.

పరస్పర విమర్శలు

నామినేషన్ల ప్రక్రియలో జరిగిన అరాచకాలకు తామంటే తాము కారణమంటూ ప్రధాన పార్టీలు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించుకున్నాయి.తెలుగుదేశం పార్టీ నేతఅత్వంలోని అధికార ఎన్డీయేకూటమి శ్రేణులు తమ అభ్యర్థులను భౌతికంగా అడ్డుకున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ ఆరోపించింది. 19 మున్సిపల్ బాడీలలో తమ పార్టీ తరఫున పోటీ చేయాలనుకున్న అభ్యర్థుల్లో 63% మందిని భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్లు వేయనివ్వలేదని పేర్కొంది. పోలీసు యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అధికార పార్టీ దాడులకు మద్దతు ఇస్తోందని ఆరోపించింది. ప్రత్యర్థులు ఎవరూ లేకపోవడంతో రాయచోటిలోని 44 వార్డులు, కడప మున్సిపల్ కార్పొరేషన్‌లోని 66డివిజన్లలో 63 స్థానాలు అధికార కూటమికే ఏకగ్రీవమయ్యాయని వైసీపీ నేతలు విమర్శించారు.ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు మరియు టీడీపి ప్రతినిధులు ఈ ఆరోపణలను పూర్తిగా తిరస్కరించారు. ఓటమి భయంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే ఉద్దేశపూర్వకంగా ఆయుధాలతో వచ్చి నామినేషన్ కేంద్రాల వద్ద హింసను ప్రేరేపించిందని, ఆపై కోర్టులను ఆశ్రయించి తా మే బాధితులమనే డ్రామాలు ఆడుతోందని ముఖ్యమంత్రి విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను మొత్తం 51,902 నామినేషన్లు దాఖలయ్యాయని, అందులో టీడీపీ కూటమి 27,772 వేయగా, విపక్షం వైసీపీ కూడా 20,556 నామినేషన్లను విజయవంతంగా దాఖలు చేసిందని, కాబట్టి అడ్డుకున్నారనేది అబద్ధమని నామినేషన్ల గణాంకాలను చంద్రబాబు నాయుడు ఉదహరించారు.

సుప్రీంకోర్టును ఆశ్రయించిన వైఎస్సార్సీపీ

క్షేత్రస్థాయిలో చోటుచేసుకున్న ఈ అసాధారణ పరిస్థితులపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకో ర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు, ఉచిత మరియు నిష్పక్షపాత ఎన్నికలు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని గుర్తుచేసింది. హింస కారణంగా నామినేషన్లు వేయలేకపోయిన మున్సిపాలిటీలలో గడువును పొడిగించే అంశాన్ని పరిశీలించాలని, అలాగే తుది అభ్యర్థుల జాబితా విడుదలను నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. నామినేషన్ కేంద్రాల వద్ద సీసీటీవీల ఏర్పాటు మరియు గట్టి భద్రత కల్పించాలని డీజీపీని ఆదే శించింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కడప మున్సిపల్ కార్పొరేషన్, రాజాంపేట, మైదుకూరు మున్సిపాలిటీలు మరియు తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధుల్లో నామినేషన్ల గడువును అక్టోబర్ 24 వరకు పొడిగించారు. అనంతరం ఈ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం అక్టోబర్ 27న క్లోజ్ చేస్తూ, అభ్యర్థులందరికీ ఆల్ది బెస్ట్ చెప్పి ఎన్నికల్లో పోటీ చేయాల్సిందిగా సూచించింది.

పోలింగ్ తేదీల సవరణ

న్యాయస్థానాల ఆదేశాలు మరియు రాష్ట్రంలో ఏర్పడిన 'అర్నాబ్' తుఫాను పరిస్థితులను అంచనా వేసిన అనంతరం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేథా స్థానిక ఎన్నికల పోలింగ్ తేదీలను సవరించారు. దీని ప్రకారం పట్టణ స్థానిక సంస్థల పోలింగ్ నవంబర్ 1న జరుగుతుంది (కౌంటింగ్ నవంబర్ 3న ఉంటుంది). ఎంపీటీసీ మరియు జెడ్పీటీసీ పోలింగ్ నవంబర్ 3 నుండినవంబర్ 5 వ తేదీకి వాయిదా పడింది. వీటికి సంబంధించిన రీపోలింగ్ అవసరమైతే నవంబర్6న జరిపి, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

కులాధిపత్యపోరే హింసకు కారణం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో నెలకొంటున్న ఉద్రిక్తతలు మరియు అశాంతికి కేవలం సిద్ధాంతాల కంటే కుల సమీకరణాలు కులాధిపత్య పోరు అత్యంత ప్రధాన కారణాలని రాజకీయ విశ్లేషకు లు మరియు సామాజిక శాస్త్రవేత్తలు బలంగా విశ్లేషిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాల చరిత్రను గమని స్తే, ఇక్కడ అధికారం అనేది రెండు ప్రధాన సామాజిక వర్గాల చుట్టూ, వాటి ప్రాబల్యం చుట్టూ తిరుగుతూ వచ్చింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయ అధికారం దశాబ్దాలుగా ప్రధానంగా రెండు బలమైన సామాజిక వర్గాల మధ్యే కేంద్రీకృతమై ఉందనేది బహిరంగ రహస్యం.తెలుగుదేశం పార్టీ ఒకసామాజిక వర్గానికి (కమ్మ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరొక సామాజిక వర్గానికి (రెడ్డి) ప్రధాన ప్రాతినిధ్యాలుగా క్షేత్రస్థాయిలో ముద్రపడ్డాయి. ప్రభుత్వం మారిన ప్రతిసారీ తమ సామాజిక వర్గానికి చెందిన నాయకులకు పదవులు, కాంట్రాక్టులు, ప్రాధాన్యత దక్కుతుందనే భావన ఉండ టం వల్ల ఈ రెండు వర్గాల మధ్య పోటీ ఎన్నికల సమయంలో తీవ్రమైన ఉద్రిక్తతలకు దారితీస్తున్నది. రాయలసీమలో రెడ్డి సామాజిక వర్గం, కోస్తా ఆంధ్రాలో కమ్మ మరియు కాపు సామాజిక వర్గాల ప్రాబల్యం రాజకీయ గెలుపోటములను శాసిస్తుంది. తమ ప్రాంతంలో ఇతర వర్గాల అభ్యర్థులు ఎదుగుతుంటే సహించలేని తత్వమే ఎన్నికల హింసకు పునాది వేస్తోంది.

బలమైన వర్గంగా కాపులు

రాష్ట్రంలో జనాభా పరంగా అత్యంత కీలకమైన స్థానంలో ఉన్న కాపు సామాజిక వర్గం ఇప్పుడు రాజకీయ గమనాన్ని మార్చే శక్తులలో ఒకటిగా నిలిచింది.జనసేన పార్టీ ఆవిర్భావం మరియు కూటమి (టీడీపీజేఎస్పీబీజేపీ)ఏర్పాటుతో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారాయి. ఈసమీకరణాల వల్ల తటస్థంగా ఉండే ప్రాంతాలలో కూడా కొత్త కుల ఘర్షణలు లేదా ఆధిపత్య పోరాటాలు తెరపైకి వస్తున్నాయి.ప్రస్తుత రాజకీయాల్లో పార్టీలు దేనికైనా కట్టుబడి ఉండే రాజకీయ సిద్ధాంతాలను పక్కన పెట్టేసి, ఏ నియోజకవర్గంలో ఏ కులం జనాభా ఎక్కువగా ఉంటే ఆ కు లానికి చెందిన వ్యక్తినే అభ్యర్థిగా నిలబెడుతున్నాయి. దీనివల్ల ఎన్నికల ప్రచారం అంతా అభివఅద్ధిలేదా విధివిధానాలపై కాకుండా, "మన కులం వాడు-పరాయి కులం వాడు" అనే విభజన రాజకీయాల చుట్టూ నడుస్తుంది. ఇది సహజంగానే సమాజంలో వర్గాల మధ్య అశాంతిని పెంచు తుంది.పోలీస్ యంత్రాంగం లేదా స్థానిక అధికార యంత్రాంగంలో కూడా కీలక పోస్టుల భర్తీనిసదరు అధికార పార్టీలు తమ సామాజిక వర్గానికి అనుకూలంగా ఉండేలా చూసుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. చట్టాన్ని అమలు చేయాల్సిన వ్యవస్థలే కుల ప్రభావానికి లోనైనప్పుడు, బాధితులకు న్యాయం జరగదనే ఆందోళన పెరిగి, అది తిరుగుబాట్లకు, హింసకు దారితీస్తోంది.ఆంధ్రప్రదేశ్‌లో కులం అనేది కేవలం ఒక సామాజిక గుర్తింపు మాత్రమే కాదు; అది రాజకీయ అధికారం, ఆర్థిక వనరులను చేజిక్కించుకునే ఒక సాధనం. ఎప్పటి వరకు అయితే రాజకీయ పార్టీలు కులాన్ని ఓట్ల కోసమే కాకుండా భౌతిక ఆధిపత్యం కోసం వాడుకుంటాయో, అప్పటి వరకు ఇటువంటి అశాంతి నెలకొంటూనే ఉంటుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. కేవలం ఓటర్లలో విద్య, చైతన్యం పెరిగి కులాతీతంగా అభ్యర్థుల యోగ్యతను చూసి ఓటు వేసినప్పుడే ఈ పరిస్థితి మారుతుంది. ఏపీ రాజకీయ అధికారం దశాబ్దాలుగా ప్రధానంగా కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల చుట్టూ, నూతనంగా బలపడుతున్న కాపు సామాజిక వర్గం చుట్టూ కేంద్రీకృతమై ఉంది. జనాభా పరంగా పెద్ద సంఖ్యలో ఉన్న వెనుకబడిన తరగతులు రెండు ప్రధాన పార్టీలలో ఓటు బ్యాంకులుగా విభజించబడ్డారు.

బ్రాహ్మణులనుంచి భూస్వామ్య వర్గాలకు...

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల ప్రారంభ చరిత్రను పరిశీలిస్తే, అవును, ఒకప్పుడు (ముఖ్యంగా స్వాతంత్ర్యానికి ముందు మరియు స్వాతంత్ర్యం వచ్చిన మొదటి రెండు దశాబ్దాల వరకు) ఏపీ రాజకీ యాల్లో బ్రాహ్మణాధిపత్యం మరియు వారి ప్రాబల్యం బలంగా కొనసాగింది.నాటి సామాజిక, వి ద్యా రంగాలలో ఉన్న ముందంజ కారణంగా రాజకీయ నాయకత్వంలో బ్రాహ్మణ సామాజిక వ ర్గానికి చెందిన నేతలు అగ్రస్థానంలో నిలిచారు.బ్రిటిష్ పాలనా కాలంలో ఆధునిక విద్యను, ఆంగ్ల భాషను ముందుగా అందిపుచ్చుకున్న వర్గాల్లో బ్రాహ్మణులు ప్రముఖులుగా ఉండేవారు. దీనివల్ల జాతీయ కాంగ్రెస్ కమిటీలలో మరియు స్వాతంత్ర్య పోరాటాల్లో వారు సహజంగానే ముందు వరుసలో నిలిచారు.1950ల చివరి నాటికి మరియు 1960ల నాటికి ఏపీ రాజకీయ ముఖచి త్రం వేగంగా మారడం ప్రారంభమైంది. బ్రాహ్మణాధిపత్యం క్రమంగా తగ్గి, భూస్వామ్య సామాజిక వర్గాల చేతుల్లోకి అధికార మార్పిడి జరిగింది.బ్రాహ్మణులు జనాభా పరంగా రాష్ట్రంలో చాలా తక్కువ శాతం (సుమారు 2% నుండి 3% లోపు) ఉన్నారు. ప్రజాస్వామ్య ఎన్నికల విధానంలో కేవలం విద్యాధికారమే కాకుండా 'ఓట్ల బలం' అత్యంత కీలకంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, భూమిపై పట్టు ఉన్న రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలు ఆర్థికంగా చాలా బలంగా ఎదిగారు. బ్రిటిష్ కాలం నాటి జమీందారీ వ్యవస్థల రద్దు తర్వాత ఈ సామాజిక వర్గాలు రాజకీయాల్లోకి భారీగా ప్రవేశించాయి. కాంగ్రెస్ పార్టీలోనే అగ్రనేతగా ఎదిగిన నీలం సంజీవరెడ్డి (తొలి ఉమ్మడి ఏపీ సీఎం) మరియు కాసు బ్రహ్మానందరెడ్డి కాలం నాటికి అధికారం పూర్తిగా రెడ్డి సామాజిక వర్గం మరియు ఇతర ఓటింగ్ బలం ఉన్న వర్గాల వైపు బదిలీ అయింది. కమ్యూనిస్ట్ ఉద్యమాలలో కమ్మ సామాజిక వర్గ నేతలు, అటుపై కాంగ్రెస్ వైభవానికి గండి కొడుతూ 1982లో ఎన్.టి. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడంతో రాజకీయ ఆధిపత్య సమీకరణాలు కమ్మ-రెడ్డి వర్గాల చుట్టూ స్థిరపడిపోయాయి.

భూసంస్కరణలతో సామాజిక విప్లవం


ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బ్రాహ్మణుల ప్రాబల్యం తగ్గుతున్న తరుణంలో కూడా, ఆ వర్గం నుండి దేశ రాజకీయాలను శాసించిన అత్యున్నత నేత పి.వి. నరసింహారావు. ఆయన 1971-73 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 1991లో ఏకంగా భారతదేశ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి, దేశ ఆర్థిక సంస్కరణలకు పితామహుడిగా నిలిచారు. ఏపీ నుండి ప్రధానమంత్రి అయిన ఏకైక వ్యక్తి ఆయనే కావడం గమనార్హం.ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బ్రాహ్మణ సామాజిక వర్గం ప్రత్యక్షంగా అధికార పోరాటాన్ని శాసించే స్థితిలో లేదు. జనాభా బలం తక్కువగా ఉండటం వల్ల ప్రధాన పార్టీలు వీరికి కొన్ని నిర్దిష్ట స్థానాల్లో (విజయవాడ సెంట్రల్ లేదా విశాఖపట్నం వంటి బ్రాహ్మణ ఓటర్లు ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో) మాత్రమే టిక్కెట్లు కేటాయిస్తున్నాయి. ప్రస్తుత రాజకీయాలు పూర్తిగా కండబలం, ధనబలం మరియు కుల సమీకరణాల చుట్టూ తిరుగుతుండటంతో, ఈ వర్గం సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా లబ్ధి పొందే ఒక సామాజిక సమూహంగానే రాజకీయ ప్రాధాన్యత ను కలిగి ఉంది.స్వాతంత్ర్యానంతరం వచ్చిన భూసంస్కరణలు కేవలం ఆర్థిక మార్పును మాత్రమే కాకుండా ఒక సామాజిక విప్లవాన్ని మోసుకొచ్చాయి. బ్రాహ్మణులను భూమికి దూరం చేసి పట్టణాల వైపు నెట్టడం ద్వారా వారి రాజకీయ ప్రాబల్యం ముగిసిపోగా.. గ్రామీణ భూములపై పట్టు సాధించిన రెడ్డి, కమ్మ వర్గాలు నేటికీ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదగడానికి ఈ చట్టాలే ప్రధాన కారణమయ్యా యి.

మేధో పాలన స్థానంలో ఆధిపత్య రాజకీయం

బ్రాహ్మణుల అధికారం లేదా ప్రాబల్యం అనేది భూమి లేదా భౌతిక సంపదపై ఆధారపడి లేదు. వారి బలం ప్రధానంగా మేధో సంపత్తి , చట్టాల పరిజ్ఞానం మరియు పరిపాలనా నైపుణ్యాల చుట్టూ కేంద్రీకృతమై ఉండేది. నాటి రాజకీయాల్లో వారు కోల్పోవడానికి లేదా ఆక్రమించుకోవడానికి స్థిరాస్తులు (పరిశ్రమలు, మైనింగ్, రియల్ ఎస్టేట్) ఉండేవి కావు. అందువల్ల ఘర్షణల అవసరం రాలేదు. భూస్వామ్య నాయకత్వం (రెడ్డి, కమ్మ) విషయానికి వస్తే వీరు విద్యావంతులైనప్పటికీ, వీరి కుటుంబాల ప్రధాన బలం, ఉనికి భూమి మరియు గ్రామీణ ఆధిపత్యం పై ఆధారపడి ఉన్నాయి. భూమి అనేది ఒక భౌతిక వనరు. ఒకరి భూమిని లేదా ప్రాంతీయ పట్టును మరొకరులాక్కోవాలని చూసినప్పుడు, లేదా కాపాడుకోవాలని చూసినప్పుడు సహజంగానే భౌతిక హింస అనివార్యమైంది.బ్రాహ్మణ నేతలు ఎక్కువగా నగరాలు లేదా పట్టణ కేంద్రాల నుండి రాజకీయా లు నడిపారు. వారికి గ్రామాల్లో సొంతంగా అనుచర గణాలు, కక్షలు ఉండేవి కావు.కానీ రెడ్డి, కమ్మ సామాజిక వర్గాల నేతలు గ్రామీణ మూలాల నుండి వచ్చినవారు. స్వాతంత్ర్యానికి ముందే గ్రామాల్లో 'పెద్దరికం' కోసం, నీటి వనరుల కోసం, సరిహద్దుల కోసం వీరి మధ్య అంతర్గతంగా ముఠా కక్షలు ఉండేవి. ప్రజాస్వామ్యం వచ్చి, వీరు ఎన్నికల బరిలోకి దిగినప్పుడు.. ఆ పాత పగలు, కక్షలు కాస్తా రాజకీయ రంగు పులుముకుని పార్టీల ఉద్రిక్తతలుగా మారాయి. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ఓటింగ్ శాతం తక్కువగా ఉండేది, ప్రజల్లో రాజకీయ చైతన్యం తక్కువ. నాయకులు చెప్తే వినే పరిస్థితి ఉండేది.1970ల నాటికి వెనుకబడిన వర్గాలలో, దళితులలో చైతన్యం పెరిగింది. ప్రజాస్వామ్యం విస్తృతమైంది. ఎప్పుడైతే అధికారం కోసం పోటీ తీవ్రమైందో, కేవలం 'వి ద్యా సంభాషణల' ద్వారా ఓట్లు సాధించడం కష్టమైంది. ప్రత్యర్థి వర్గాలను భయపెట్టడానికి, తమఓటర్లను పోలింగ్ బూత్‌ల వైపు నడిపించడానికి నాయకులు కండబలాన్ని ఒక వ్యూహాత్మకంగా వాడటం ప్రారంభించారు. చదువుకున్న నాయకులు సైతం గెలుపు కోసం ఈ వ్యవస్థను అంగీకరించాల్సి వచ్చింది.

పెచ్చుమీరిన అరాచకం

1980-90ల తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ వేగంగా మారింది.



రాజకీయం అనేది కేవలంచట్టాలు చేసే వేదికగా మిగల్లేదు. అది కాంట్రాక్టులు, లిక్కర్ సిండికేట్లు, రియల్ ఎస్టేట్, మైనింగ్‌దందాలు, మరియు ప్రైవేట్ విద్యాసంస్థల సామ్రాజ్యాలను నియంత్రించే శక్తిగా మారింది. విద్యావంతులైన భూస్వామ్య నేతలు ఈ నయా-ఆర్థిక వనరులను చేజిక్కించుకోవడానికి ఒక కార్పొరే ట్ తరహా వ్యూహాన్ని అమలు చేశారు. ఇందులో ప్రత్యర్థుల వ్యాపారాలను దెబ్బతీయడం, బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని వాడుకుని కేసులు పెట్టడం వంటి 'వైట్ కాలర్' హింస మరియుఅరాచకం బాగా పెరిగాయి. పాత తరం బ్రాహ్మణ నేతలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, క్రమశిక్షణకు కట్టుబడి ఉండేవారు. హైకమాండ్ చెప్తే పదవుల నుంచి తప్పుకునే సంస్కృతి ఉండేది. కానీ తర్వాతి కాలంలో నాయకులు తమ చుట్టూ ఒక వ్యక్తిగత ఆరాధన మరియు సొంత సామ్రాజ్యాలను సృష్టించుకున్నారు. "మా నేత పదవిలో ఉంటేనే మా సామాజిక వర్గానికి, మా వ్యాపారాలకు రక్షణ" అనే భావన అనుచరులలో బలంగా నాటుకుపోవడం వల్ల, అధికారం చేజారినప్పుడులేదా ఎన్నికలు జరిగినప్పుడు అది జీవన్మరణ సమస్యగా మారి హింసకు దారితీస్తోంది.

ఆర్థిక ప్రయోజన రాజకీయాలు

చదువు అనేది వ్యక్తిగత సంస్కారాన్ని ఇవ్వగలదు, కానీ రాజకీయ వ్యవస్థ యొక్క ఆర్థిక ప్రయోజనాలు మరియు సామాజిక ఒత్తిడులు హింసను శాసిస్తాయి. బ్రాహ్మణుల కాలంలో రాజకీయం మేధోపరమైన చర్చల స్థాయిలోనే ముగిసిపోవడానికి వారి వద్ద భౌతిక ఆస్తుల ఆధిపత్యం లేకపోవడమే కారణం. కానీ అంతే చదువుకున్న రెడ్డి, కమ్మ నేతలు అధికారంలోకి వచ్చినప్పుడు.. వారి వెనుక ఉన్న వందల కోట్ల ఆర్థిక సామ్రాజ్యాలు, దశాబ్దాల గ్రామీణ ఆధిపత్య పోరు మరియు గెలుపు గుర్రాల రాజకీయ వ్యూహాలు చట్టసభల్లో మరియు వీధుల్లో హింసను పెంచడానికి కారణమయ్యాయి. ఏపీలో బీసీలు జనాభా పరంగా బలమైన సామాజిక వర్గంగా వున్నప్పటికీ, వీరిలో అనేక కులాలుండటం వల్ల ఐక్యత లోపించి ద్వితీయశ్రేణి నాయకులుగానే కొనసాగుతున్నారు. ఇటీవలి కాలంలో రాజకీయ పార్టీలు బీసీలకు శాశ్వత ఆర్థిక, రాజకీయ సాధికారత (రాజకీయాల్లో సమాన వాటా, పరిశ్రమల స్థాపన) కల్పించడం కంటే, ప్రత్యక్ష నగదు బదిలీలు, కార్పొరేషన్ల ద్వారా ఇచ్చే సబ్సిడీలు వంటి తక్షణ సంక్షేమ పథకాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఇది వారిని లబ్ధిదారులుగా ఉంచుతోందే తప్ప, పాలకులుగా ఎదగనివ్వడం లేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో (పంచాయతీ, మున్సిపాలిటీ) బీసీలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, చట్టసభలలో (అసెంబ్లీ, పార్లమెంట్) వారికి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించడంలో రాజకీయ పార్టీలు వెనుకంజ వేస్తున్నాయి. సాధారణ స్థానాల్లో మెజారిటీ టికెట్లను ధనిక, ప్రబల వర్గాలకే కేటాయిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో బీసీలు "కింగ్ మేకర్లు" (ఎవరిని గెలిపించాలో నిర్ణయించే శక్తి) గానే మిగిలిపోయారు తప్ప, తమకున్న విపరీతమైన జనాభా బలాన్ని సంఘటిత రాజకీయ శక్తిగా మార్చుకోలేకపోవడం వల్లే "కింగ్స్" (పాలకులు) కాలేకపోతున్నారు.



నేటిధాత్రి®

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక

22ND ANNIVERSARY వసంతాల ఆవిర్భావోత్సవం 2004-2026

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 03-11-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 189 రూ॥ 6.00



బీజేపీ అధికారమే లక్ష్యం

తెలంగాణలో కాంగ్రెస్‌ను కూకటివేళ్లతో పెకిలిస్తాం!



- మహా పాదయాత్రలో అమిత్ షా సమరశంఖం
- ప్రజాస్వామ్య పరిరక్షణ.. అరాచక పాలన అంతమే లక్ష్యంగా ముందుకు
- తెలంగాణలో త్వరలో బీజేపీ ప్రభుత్వం రాబోతోంది
- రాహుల్ గాంధీ చొరబాటుదారులకు కొమ్ముకాస్తున్నారు
- కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోంది
- తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లు.. రేవంత్ నుంచి రాహుల్‌కు కప్పం
- ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు పిలుపు

నేటిధాత్రి , తెలంగాణ బ్యూరో :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించి, బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం' అనే నినాదంతో బీజేపీ నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో ఆయన పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగురవేయాలంటే ప్రతి ఒక్కరూ తనతో కలిసి నినదించాలని ప్రజలను కోరారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడి, అరాచక శక్తులకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. త్వరలోనే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్ చొరబాటుదారులకు అండగా నిలుస్తున్నారు

కాంగ్రెస్ పార్టీపై అమిత్ షా తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన ఓట్ బచావో ర్యాలీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాదని, చొరబాటుదారులను కాపాడేందుకేనని విమర్శించారు. రాహుల్ గాంధీ కూడా చొరబాటుదారుల పక్షాన నిలుస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చొరబాటుదారులను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు. దేశంలో అక్రమంగా ప్రవేశించిన వారి ఓట్లను తొలగించకూడదా? ఒక వ్యక్తికి రెండు ఓట్లు ఉంటే వాటిని తొలగించాలా.. వద్దా? అని ప్రశ్నించారు. దొంగ ఓట్ల తొలగింపును కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని, అందుకే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

13 కోట్ల ఓట్ల తొలగింపుపై రాహుల్ అబద్ధాలు

ఎస్ఐఆర్ ప్రక్రియలో 13 కోట్ల ఓట్లు తొలగించారంటూ రాహుల్ గాంధీ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అమిత్ షా విమర్శించారు. ఎస్ఐఆర్‌కు ముందు కూడా బీజేపీ అనేక ఎన్నికల్లో విజయం సాధించిందని గుర్తుచేశారు. ఎస్ఐఆర్ వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చిందన్న రాహుల్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. మరి రాహుల్ గాంధీ ఎంపీగా గెలిచింది కూడా ఎస్ఐఆర్ వల్లేనా? అని ప్రశ్నించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్‌కు సవాల్ విసిరారు. జీవితంలో రాహుల్ గాంధీ ప్రధాని కాలేరని, మాక్ పార్లమెంట్‌లో ప్రధాని స్థానంలో కూర్చొని సంతోషపడాల్సిందేనని ఎద్దేవా చేశారు.

ఈవీఎంలతో గెలిస్తే.. రేవంత్ ఎలా గెలిచారు?

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా కేంద్రంలో బీజేపీ విజయం సాధిస్తోందని కాంగ్రెస్ ఆరోపిస్తోందని, అదే నిజమైతే తెలంగాణలో రేవంత్‌రెడ్డి ఎలా గెలిచారని అమిత్ షా ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి ఎంత ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించబోమని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా బలహీనపడిపోయిందని, వెంటిలేటర్‌పై ఉన్న పార్టీ ప్రధాని మోదీని అడ్డుకోలేదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీ కూడా కాపాడలేరని విమర్శించారు.

తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లు

తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో వసూళ్లు జరుగుతున్నాయని అమిత్ షా ఆరోపించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ టు రాహుల్ ట్యాక్స్ అని వ్యాఖ్యానిస్తూ.. రేవంత్‌రెడ్డి రాహుల్ గాంధీకి కప్పం కడుతున్నారని తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు.

బీజేపీ అధికారమే లక్ష్యం

తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడి, బీజేపీకి అధికారం అప్పగించాలని అమిత్ షా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, చొరబాటుదారుల ఏరివేత, అవినీతి ఆరోపణలపై పోరాటం, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ కార్యాచరణలో భాగమని ఆయన ప్రసంగం ద్వారా స్పష్టం చేశారు. రాష్ట్రంలో బీజేపీకి భవిష్యత్తు ఉందని, పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేస్తే అధికారాన్ని సాధించవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.



హైదరాబాద్‌ను చెత్తరహిత నగరంగా..

ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలి!

అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు



- ఇంటింటికీ ప్రతిరోజూ చెత్త సేకరణ.. నిరంతర పర్యవేక్షణ
- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
- నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు
- తాగునీటికి బదులుగా శుద్ధి చేసిన మురుగునీటి వినియోగం
- 19 ఎస్టీపీల నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల సేవలు
- ట్రాఫిక్ కష్టాల నివారణకు అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు
- సిగ్నల్ ఫ్రీ ప్రయాణానికి కార్యాచరణ సిద్ధం చేయాలి

నేటిధాత్రి , హైదరాబాద్:

హైదరాబాద్‌ను పరిశుభ్రమైన నగరంగా, ట్రాఫిక్ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఇంటింటికీ ప్రతిరోజూ చెత్త సేకరణ జరిగేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మున్సిపల్, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో నగర పారిశుధ్యం, గ్రీన్ వాటర్ వినియోగం, ట్రాఫిక్ సమస్యలపై పలు సూచనలు చేశారు.

చెత్త సేకరణలో నిర్లక్ష్యానికి తావొద్దు

నగరంలోని ప్రతి ఇంటి నుంచి రోజూ చెత్త సేకరించేలా అవసరమైన సిబ్బంది, వాహనాలు, ఇతర ఏర్పాట్లు చేయాలని సీఎం సూచించారు. నిర్మాణ వ్యర్థాలను తరలించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతాల్లో చెత్త సేకరణకు ఇండస్ట్రియల్ లోకల్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

తాగునీటికి బదులుగా గ్రీన్ వాటర్

నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్‌స్కేపింగ్, గార్డెనింగ్ వంటి అవసరాలకు తాగునీటిని వినియోగించకుండా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని ఉపయోగించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ లక్ష్యంతో ప్రారంభించిన గ్రీన్ ట్యాంకర్ల సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని చెప్పారు. శుద్ధి చేసిన మురుగునీటిని నిర్మాణ రంగం, పార్కుల అభివృద్ధి, పచ్చదనం నిర్వహణకు వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని అభిప్రాయపడ్డారు.

19 ఎస్టీపీల నుంచి 28 గ్రీన్ ట్యాంకర్లు

జలమండలి తొలివిడతలో 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని సీఎం గుర్తుచేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధుల్లోనూ గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని అధికారులకు సూచించారు. శుద్ధి చేసిన నీటిని వివిధ అవసరాలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా నగరంలో తాగునీటి వనరులపై ఒత్తిడి తగ్గించవచ్చన్నారు.

సిగ్నల్ ఫ్రీ ప్రయాణానికి ప్రణాళికలు

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపి సిగ్నల్ ఫ్రీ రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోకుండా నిరంతరాయంగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరాభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డితో పాటు హెచ్ఎండీఏ, మున్సిపల్ కార్పొరేషన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అమిత్ షా.. తెలంగాణకు ఇచ్చిన నిధులెన్ని?

కేంద్ర హోంమంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్ సూటి ప్రశ్న



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడానికే పరిమితమైందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. కాంగ్రెస్‌పై ఆరోపణలు చేసిన అమిత్ షా.. తెలంగాణకు కేంద్రం ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. రాష్ట్రానికి ఇచ్చిన నిధులెన్ని? తెలంగాణ నుంచి కేంద్రం వసూలు చేస్తున్న పన్నులెంత? అని సూటిగా ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు.

బీజేపీ హామీల సంగతేంటి?

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై చర్చకు తాము సిద్ధమని పొన్నం స్పష్టం చేశారు. అదే సమయంలో బీజేపీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలపై అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు నెలవారీ పింఛన్లు, ఉచిత విద్యుత్, ప్రతి ఇంటికి రూ.15 లక్షలు ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. పెట్రోల్ ధరను రూ.50కి తగ్గిస్తామని ఇచ్చిన హామీని మరిచిపోయారా? అంటూ విమర్శించారు.

కరవుపై కేంద్రం స్పందించాలి

ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో ఏర్పడిన కరవు పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని పొన్నం డిమాండ్ చేశారు. దేశంలో 12 ఏళ్ల బీజేపీ పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలకు విఘాతం కలిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతోందని పేర్కొన్నారు.

చొరబాటుదారులను ఎంతమందిని పంపించారు?

విదేశీయుల ఓట్లను తొలగించామని బీజేపీ నేతలు చెబుతున్నారని, అయితే వారిలో ఎంతమందిని దేశం నుంచి పంపించారో అమిత్ షా వెల్లడించాలని పొన్నం ప్రశ్నించారు. చొరబాటుదారులకు ఓటు హక్కు కల్పించడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియ పేరుతో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఓట్లను తొలగించడంపైనే తమ అభ్యంతరమని వివరించారు. ఎస్ఐఆర్‌పై పార్లమెంట్‌లో చర్చించేందుకు సిద్ధమా? అని అమిత్ షాకు సవాల్ విసిరారు.

మోదీ, అమిత్ షా ట్యాక్స్ నడుస్తోంది

బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యాలయాల నుంచే ఓట్ల తొలగింపు దరఖాస్తుల పంపిణీ జరుగుతోందని పొన్నం ఆరోపించారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా పాలనలో అంబానీ, అదానీలకు దేశ సంపదను కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో మోదీ, అమిత్ షా ట్యాక్స్ నడుస్తోందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో అమిత్ షా పర్యటన పూర్తిగా విఫలమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.



కరువు మండలాలు ప్రకటించడం తప్ప ..సహాయంపై

చేతులెత్తేసిన రేవంత్

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు! : అల్వాల రైతు సభలో హరీశ్‌రావు ధ్వజం

నేటిధాత్రి, వనపర్తి:

తెలంగాణలో నెలకొన్న కరువు ప్రకృతి వైపరీత్యం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శ్రీశైలం, జూరాల ప్రాజెక్టుల్లో పుష్కలంగా నీళ్లున్నా సకాలంలో మోటార్లు నడపకపోవడంతో వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని ఆరోపించారు. నీళ్లకు, కరెంటుకు, పంటలకు సెలవు ప్రకటిస్తున్న రేవంత్‌రెడ్డికే ప్రజలు టాటా.. బాయ్‌బాయ్ చెప్పాలని వ్యాఖ్యానించారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో సాగునీరు అందక ఎండిపోయిన వరి పంటలను సోమవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఇతర ఉమ్మడి పాలమూరు జిల్లా నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. పంటలు ఎండిపోవడంతో కన్నీటిపర్యంతమైన రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన రైతు బహిరంగ సభలో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

నీళ్లున్నా.. పంటలు ఎండబెట్టారు!

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కేసీఆర్ హయాంలో ఎనిమిదేళ్ల పాటు రెండు పంటలు పుష్కలంగా పండాయని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో వానాకాలం పంటలే ఎండిపోతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. ఒక్క అల్వాల గ్రామంలోనే 250 ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, ఈ ప్రాంతంలో వేలాది ఎకరాలు, రాష్ట్రవ్యాప్తంగా 24 నుంచి 25 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అల్వాలకు చెందిన కొండయ్య అనే రైతు మూడు ఎకరాల్లో వరి సాగు చేసి, పెట్టుబడులు పెట్టి, పంట పొట్ట దశకు చేరుకున్న సమయంలో నీళ్లు అందక ఎండిపోవడంతో కన్నీళ్లు పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా కరువు వచ్చిందంటూ ప్రభుత్వం తప్పించుకుంటోందని విమర్శించారు.

700 కిలోమీటర్ల దూరంలో కృష్ణా జలాలు.. 70 కిలోమీటర్లలో ఎందుకు లేవు?

పాలమూరు ప్రాంతంలో పారాల్సిన కృష్ణా జలాలు పక్క రాష్ట్రానికి తరలిపోతున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. మనకు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న చంద్రబాబు నాయుడి కుప్పంలో కృష్ణా నీళ్లు పారుతుంటే, కేవలం 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న వనపర్తికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. తాను పాలమూరు బిడ్డనని చెప్పుకునే రేవంత్‌రెడ్డి ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో పాలమూరులో సుమారు 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామని, ప్రస్తుతం మళ్లీ కరువు ఛాయలు, వలసలు మొదలయ్యాయని అన్నారు.

50 టీఎంసీలకు బదులు.. 18 టీఎంసీలే!

శ్రీశైలం ప్రాజెక్టుకు 221 టీఎంసీల నీరు వచ్చినా ప్రభుత్వం సకాలంలో మోటార్లు నడపలేదని హరీశ్‌రావు ఆరోపించారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో ఐదు మోటార్లను నిరంతరాయంగా నడిపితే రోజుకు సుమారు 4 వేల క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయవచ్చని, నెలకు 10.2 టీఎంసీల చొప్పున ఐదు నెలల్లో 50 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని వివరించారు. కానీ ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలే ఎత్తిందని, మిగిలిన నీటిని వినియోగించుకోకుండా వదిలేసిందని విమర్శించారు. పోతిరెడ్డిపాడు, రాయలసీమ ఎత్తిపోతల, వెలిగొండ మార్గాల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు వెళ్లేందుకు ప్రభుత్వం పరోక్షంగా అవకాశం కల్పించిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో కరోనా కష్టకాలంలోనూ కల్వకుర్తి ద్వారా 50 టీఎంసీల నీటిని ఎత్తి రెండు పంటలకు సాగునీరు అందించామని గుర్తుచేశారు.

కృష్ణా జలాల వినియోగం 41 నుంచి 25 శాతానికి!

కృష్ణా జలాల్లో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ తన తాత్కాలిక వాటాలో 34 శాతానికి మించి వినియోగించుకుందని, ఒక ఏడాది 41 శాతం వరకు నీటిని వాడుకున్నామని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్‌రెడ్డి పాలనలో ఒక ఏడాది 28 శాతం, మరో ఏడాది 27 శాతం, ప్రస్తుత ఏడాది 25 శాతానికే వినియోగం పడిపోయిందని ఆరోపించారు. జూరాల ప్రాజెక్టుకు ఈ ఏడాది సుమారు 252 టీఎంసీల నీళ్లు వచ్చినా నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, జూరాల ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించలేకపోయారని విమర్శించారు. నీళ్లను ఒడిసిపట్టుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుంటే, తెలంగాణ ప్రభుత్వం మాత్రం వచ్చిన నీటిని వదిలేసిందని వ్యాఖ్యానించారు.

మోటార్లు నడపలేని ప్రభుత్వం ఎందుకు?

కల్వకుర్తి పంప్‌హౌస్‌లో ఐదు మోటార్లను 24 గంటలు నడిపితే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని హరీశ్‌రావు పేర్కొన్నారు. గతంలో మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఇతర నాయకులు పంప్‌హౌస్‌ను సందర్శించి మోటార్లను 9 నుంచి 10 గంటలే ఎందుకు నడుపుతున్నారు? మిగిలిన సమయంలో ఎందుకు నిలిపివేస్తున్నారని ప్రశ్నించినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. జూరాల నుంచి వరద నీరు వచ్చే ముందే మోటార్లు నడిపించి చెరువులను నింపిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. ప్రస్తుతం కల్వకుర్తి నీటితో నిండుగా ఉండే చెరువుల్లోకి చుక్క నీరు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పాలమూరు-రంగారెడ్డి పనులు ఎక్కడివక్కడే!

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం కాలువల్లో అక్కడక్కడా మట్టి తండ్లు ఉన్నాయనే కారణంతో నీటిని విడుదల చేయడం లేదని విమర్శించారు. వారం రోజుల్లో తొలగించగలిగే మట్టిని కూడా తొలగించలేని అసమర్థ ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని మండిపడ్డారు. నార్లాపూర్ నుంచి కరివేన, వట్టెం రిజర్వాయర్ల వరకు నీటిని నింపితే భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీటి ఊట వస్తుందని, ప్రజలు, పశువులకు తాగునీటి ఇబ్బందులు తప్పుతాయని పేర్కొన్నారు.

ప్రభుత్వానికి నాలుగు డిమాండ్లు

రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్‌రావు నాలుగు ప్రధాన డిమాండ్లు చేశారు.

1. శ్రీశైలంలో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునేందుకు కల్వకుర్తిలోని ఐదు మోటార్లను 24 గంటల పాటు నడిపించి, అన్ని చెరువులను నింపాలి.
2. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని కాలువల్లో మట్టి తండ్లను తొలగించి, నార్లాపూర్ నుంచి కరివేన, వట్టెం రిజర్వాయర్ల వరకు నీటిని నింపాలి.
3. జూరాల ప్రాజెక్టు నుంచి మరో 15 రోజుల పాటు సాగునీటిని విడుదల చేసి చేతికొచ్చే దశలో ఉన్న వానాకాలం పంటలను కాపాడాలి.
4. రాష్ట్రవ్యాప్తంగా ఎండిపోయిన 25 లక్షల ఎకరాల పంటలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి. యాసంగి రైతుబంధు విడుదల చేయడంతో పాటు వ్యవసాయ కూలీలు, ట్రాక్టర్ డ్రైవర్లు, హార్వెస్టర్ కార్మికులను ఆదుకోవాలి. ఉపాధి హామీ పనిదినాలు పెంచి, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12 వేల ఆర్థిక సాయం అందించాలి.

కేంద్ర బృందాన్ని ఎందుకు పంపడం లేదు?

ఆంధ్రప్రదేశ్‌లో వరదలు వచ్చినప్పుడు కేంద్ర బృందాలు వచ్చి నష్టాన్ని అంచనా వేసి సహాయం అందించాయని, తెలంగాణలో ఇంతటి కరువు పరిస్థితులు ఉన్నా కేంద్ర బృందాలు ఎందుకు రావడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అడగడం లేదని, తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీలు కూడా స్పందించడం లేదని విమర్శించారు. తక్షణమే కేంద్ర బృందాన్ని పంపించి కరువు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వి. శ్రీనివాస్‌గౌడ్, సి. లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్, బాసు హనుమంతు నాయుడు, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఇతర నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ఆర్థిక పరిజ్ఞానంపై యాజమాన్య వికాస కార్యక్రమం



- గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఈనెల 19, 20 తేదీల్లో నిర్వహణ
- నిర్వాహకులు, వృత్తి నిపుణులకు ఆర్థిక నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ

నేటిధాత్రి,పాటన్‌చెరు:

వ్యూహాత్మక వ్యాపార నిర్ణయాలు తీసుకునేందుకు అవసరమైన ఆర్థిక పరిజ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ రెండు రోజుల యాజమాన్య వికాస కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈనెల 19, 20 తేదీల్లో అకౌంటింగ్, ఫైనాన్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది.

'సంఖ్యల నుంచి వ్యూహం వరకు: నిర్వాహక నైపుణ్యం కోసం ఆర్థిక పరిజ్ఞానం' అనే అంశంతో హైబ్రిడ్ విధానంలో కార్యశాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఫైనాన్స్‌లో అధికారిక నేపథ్యం లేని మేనేజర్లు, వృత్తి నిపుణులకు ఆర్థిక, వాణిజ్యపరమైన అవగాహన పెంపొందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్థిక విశ్లేషణ, వ్యయ నిర్మాణాలు, బడ్జెట్ రూపకల్పన, మూలధన కేటాయింపు, పెట్టుబడిపై రాబడి, పెట్టుబడుల మూల్యాంకనం వంటి కీలక అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆర్థిక విలువ జోడింపు, మూలధన సగటు వ్యయం, మూలధన ఆస్తి ధరల నమూనా, ఆర్థిక అంచనాలతో పాటు ఆధునిక మూలధన బడ్జెట్ పద్ధతులపై కూడా ఆచరణాత్మక అవగాహన కల్పించనున్నారు.

ఐదు దశల్లో అభ్యాసం

అర్థం చేసుకోవడం, విశ్లేషించడం, పరిష్కరించడం, నమూనా రూపొందించడం, ప్రదర్శించడం అనే ఐదు పరస్పర సంబంధిత దశల్లో శిక్షణ సాగనుంది. వాస్తవ వ్యాపార పరిస్థితులు, ప్రత్యక్ష అభ్యాసాలు, కేస్ స్టడీల ద్వారా వ్యాపార పనితీరును విశ్లేషించడం, పెట్టుబడి అవకాశాలను అంచనా వేయడం, వ్యూహాత్మక సిఫార్సులు రూపొందించడం వంటి అంశాలను నేర్పనున్నారు.

గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన డాక్టర్ సుశోభన్ పాల్, డాక్టర్ మెరుగు వేణుగోపాల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. పాల్గొనేవారికి అభ్యాస సామగ్రితో పాటు ధ్రువీకరణ పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు పేర్ల నమోదు, రుసుము తదితర వివరాల కోసం 84209 66501కు సంప్రదించవచ్చు. అలాగే cbe@gitam.eduకు ఈ-మెయిల్ చేయవచ్చు.

విద్యార్థి చదువుకు - ఉప్పల వెంకటేష్

ఆర్థిక సహాయం.



కల్వకుర్తి /నేటిధాత్రి:

కల్వకుర్తి నియోజకవర్గశీ లోని తలకొండపల్లి మండలం వీరన్న పల్లె గ్రామం కు చెందిన నూనె నరేష్ యాదవ్ ం/శీ స్వామి హైదరాబాద్ లో విద్యను అభ్యసిస్తున్నాడు. విద్యా సంవత్సరం మధ్యలో ఆర్థిక ఇబ్బందులు రావడంతో ఫీజు కట్టలేని పరిస్థితిలో రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ని సంప్రదించగ విద్యార్థి చదువుకు 15,000/- ఆర్థిక సహాయం అందించారు.

ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం బి. ర్. స్. వి.రాష్ట్ర నాయకుడు దారమోనిగణేష్,బి.ర్.స్.సీనియర్ నాయకులు వరకుప్పల గణేష్,వీరన్నపల్లి సీనియర్ నాయకులు రాఘవేందర్, కాశన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెల్లాపూర్‌లో అక్రమ జల దోపిడీపై హైడ్రా కొరడా

- అక్రమ బోర్‌వెల్ కేంద్రాలపై దాడులు.. పాయింట్లు స్వాధీనం
- నివాసితుల ఆందోళనతో స్పందించిన అధికారులు



నేటిధాత్రి,పాటన్‌చెరు:

తెల్లాపూర్‌లో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ భూగర్భ జలాల వెలికితీతపై హైడ్రా, రెవెన్యూ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. అక్రమంగా భూగర్భ జలాలను వెలికితీస్తున్న పలు కేంద్రాలను గుర్తించి, ఇందుకు ఉపయోగిస్తున్న బోర్‌వెల్ పాయింట్లను స్వాధీనం చేసుకున్నారు.

తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ (టీనా) ఫిర్యాదు చేయడంతో పాటు, సమస్యపై నివాసితులు శనివారం అర్ధరాత్రి వరకు రహదారులపై నిరసన చేపట్టారు. దీంతో స్పందించిన అధికారులు ఆదివారం పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి చర్యలు చేపట్టారు.

అధికారుల తక్షణ స్పందనపై టీనా ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, కేవలం కొన్ని కేంద్రాలపై చర్యలతో సరిపెట్టకుండా ప్రాంతంలోని అన్ని అక్రమ బోర్‌వెల్ పాయింట్లను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమంగా భూగర్భ జలాలను వెలికితీస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మళ్లీ మొదలు కాకుండా నిఘా అవసరం

స్వాధీనం చేసుకున్న ప్రాంతాల్లో తిరిగి అక్రమ జలాల వెలికితీత ప్రారంభం కాకుండా అధికారులు నిరంతర నిఘా కొనసాగించాలని నివాసితులు విజ్ఞప్తి చేశారు. వేలాది కుటుంబాలు నివసిస్తున్న తెల్లాపూర్‌లో భూగర్భ జలాలను అక్రమంగా తరలిస్తే భవిష్యత్తులో తీవ్ర తాగునీటి సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తామని టీనా స్పష్టం చేసింది.

తిప్పారం మల్లన్న సాగర్ బ్లాస్టింగ్

ప్రశ్నించినందుకే తెరపైకి ఫోన్ టాపింగ్ కేసు



సిద్దిపేట జిల్లా, నేటిధాత్రి:

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతుబంధు సమితి రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ దేవి రవీందర్ రైతుబంధు సమితి మండలం మాజీ కోఆర్డినేటర్ రాగళ్ల దుర్గయ్యలు మాట్లాడుతూ మల్లన్న సాగర్ వద్ద బ్లాస్టింగ్లను ప్రశ్నించినందుకు తెరపైకి ఫోన్ టాపిక్ కేసు డైవర్షన్ పాలిటిక్స్ తో పబ్బం గడుపుతున్న రేవంత్ రెడ్డి సాగర్ కట్ట దగ్గర బాంబులతో పేల్చిన ఘటన గురించి తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు హరీష్ రావు మల్లన్న సాగర్ కట్ట సందర్శించారు గ్రామపంచాయతీ ఇరిగేషన్ పోలీస్ పర్మిషన్ లేకుండా మల్లన్న సాగర్ బ్లాస్టింగ్ ఎలా చేశారని దానివల్ల మల్లన్న సాగర్ కట్టకు తిప్పారం గ్రామంలో ఉన్న ఇళ్లకు పగుళ్లు వచ్చాయని అక్కడ సందర్శించిన సందర్భంగా ప్రజలు చెప్పిన మాటలు విన్న హరీష్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఫోన్ ఫోన్ టాపింగ్ కేసు తెరపైకి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించకుండగా వాళ్లపై చర్యలు తీసుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మల్లన్న సాగర్ రిజర్వాయర్‌ను కాపాడి బ్లాస్టింగ్ కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని అడగడం తప్ప ప్రాజెక్టులు నిర్మించి రైతులకు నీళ్లు అందించిన చరిత్ర గత కెసిఆర్ ప్రభుత్వానిది రైతుల నడ్డి విరిస్తున్న చరిత్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది ప్రభుత్వంపై పోరాడుతున్న కేటీఆర్ పై హరీష్ రావు పై అక్రమ కేసులు పెడుతూ ఆనందపడుతున్నారు మీ తప్పుడు కేసులు కోర్టులో ఎదుర్కొని మీకు బుద్ధి చెపుతారు ప్రజా పాలన పేరుతో దగా పాలన చేస్తున్న మీ ప్రభుత్వాన్ని అడుగడుగున ప్రశ్నించి ప్రజల కోసం పోరాడుతున్నందుకే తప్పుడు కేసులు పెడుతున్నారు ఇప్పటికైనా డైవర్షన్ పాలిటిక్స్ మానుకొని పాలన పై దృష్టి పెట్టి ప్రజల కోసం పనిచేయాలని వారు డిమాండ్ ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.వి అధ్యక్షులు దుర్గా ప్రసాద్ అంకిరెడ్డి పల్లి సర్పంచ్ గాలి బాలయ్య మాజీ కౌన్సిలర్ శివకుమార్ పేస్ డైరెక్టర్ నల్లగు వెంకటేశం ఎస్సీ సెల్ అధ్యక్షులు దొమ్మట శేఖర్ తదితరులు పాల్గొన్నారు



పటాన్చెరు పారిశుధ్యంలో నవశకం

- రూ.12 కోట్లతో 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్లు
- తోషిబా సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు.. తొలి విడత వాహనాల ప్రారంభం
- పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బందిని పెంచాలని ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన



నేటిధాత్రి, పటాన్చెరు:

పటాన్చెరు నియోజకవర్గంలో పారిశుధ్య వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఆధునిక వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చొరవతో తోషిబా పరిశ్రమ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.12 కోట్ల వ్యయంతో 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్లను కొనుగోలు చేశారు. సోమవారం పటాన్చెరు మైత్రి మైదానంలో ఎమ్మెల్యే జీఎంఆర్, తోషిబా పరిశ్రమ ప్రతినిధులు తొలి విడతలో ఐదు టిప్పర్లు, ఐదు స్వీపింగ్ మిషన్లను ప్రారంభించారు.

పెరుగుతున్న జనాభా, కొత్త కాలనీలకు అనుగుణంగా పటాన్చెరు, అమీన్పూర్ సర్కిళ్ల పరిధిలో పారిశుధ్య సేవలను మెరుగుపర్చేందుకు ఈ వాహనాలను వినియోగించనున్నారు. తొలి విడతలో అమీన్పూర్ సర్కిల్‌కు మూడు స్వీపింగ్ మిషన్లు, మూడు టిప్పర్లు, పటాన్చెరు సర్కిల్‌కు రెండు స్వీపింగ్ మిషన్లు, రెండు టిప్పర్లను కేటాయించారు. బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు జాతీయ రహదారి పరిశుభ్రత కోసం ప్రత్యేకంగా మరో స్వీపింగ్ మిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రతి డివిజన్ పరిశుభ్రతకు చిరునామా కావాలి

తొమ్మిది డివిజన్ల పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే జీఎంఆర్ అన్నారు. ప్రతి డివిజన్‌కు అవసరమైన స్వీపింగ్ మిషన్లు, టిప్పర్లు, జోనీబీలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పరిశుభ్రమైన కాలనీల నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కూడా కీలకమని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని విజ్ఞప్తి చేశారు.

సిబ్బంది కొరతపై ఎమ్మెల్యే ఆందోళన

పెరుగుతున్న జనాభా, కొత్త కాలనీలకు అనుగుణంగా పారిశుధ్య సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రభుత్వానికి సూచించారు. చనిపోయిన కార్మికుల స్థానంలో కొత్త నియామకాలు చేపట్టకపోవడం వల్ల సిబ్బంది కొరత ఏర్పడిందన్నారు. చెత్తను ప్రతిరోజూ సేకరించలేకపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌కు తగిన సంఖ్యలో పారిశుధ్య సిబ్బందిని తక్షణమే నియమించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తోషిబా పరిశ్రమ ఎండీ మారు మోటో తెలిపారు. భవిష్యత్తులోనూ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. సీఎంసీ పరిధిలోని తొమ్మిది డివిజన్ల పారిశుధ్య నిర్వహణ కోసం సీఎస్ఆర్ నిధులతో వాహనాలు సమకూర్చడంలో ఎమ్మెల్యే జీఎంఆర్ చొరవ ప్రశంసనీయమని శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ అన్నారు.

కార్యక్రమంలో పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కావ్య, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లలిత శ్రావణి, తోషిబా పరిశ్రమ జనరల్ మేనేజర్ రామకృష్ణ, సీనియర్ మేనేజర్ రాజా, మాజీ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

వేరే రాష్ట్రాల సర్టిఫికెట్లతో ఉద్యోగాలా?

- అసిస్టెంట్ లైబ్రేరియన్ నియామకంపై విచారణ జరపాలి
- అర్హతలపై పరిశీలించి అక్రమ నియామకాలను రద్దు చేయాలి: బ్రాహ్మణపల్లి యుగంధర్



కరీంనగర్, నేటిధాత్రి:

ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్టుకు ఇతర రాష్ట్రాలకు చెందిన సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన వారిపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నియామకాలను రద్దు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నాయకుడు బ్రాహ్మణపల్లి యుగంధర్ మాట్లాడుతూ, హైకోర్టు ఉత్తర్వులు, నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగ నియామకాలు జరిగి ఉంటే వాటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పాటైన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్టు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారని తెలిపారు. ఈ పోస్టుకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (బీఎల్ఐఎస్) ఉత్తీర్ణతతో పాటు, వైద్య శాఖలో కనీసం రెండేళ్ల అసిస్టెంట్ లైబ్రేరియన్ అనుభవం ఉండాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నట్లు చెప్పారు.

అర్హతలపై సమగ్ర పరిశీలన జరపాలి

ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల పేరుతో తెలంగాణలో నిబంధనలకు విరుద్ధంగా చదివి పొందిన సర్టిఫికెట్లను పరిగణనలోకి తీసుకోరాదని యుగంధర్ డిమాండ్ చేశారు. అభ్యర్థుల విద్యార్హతలు, కోర్సు నిర్వహించిన విధానం, విశ్వవిద్యాలయాల గుర్తింపు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని కోరారు. ఉద్యోగ నియామకాల్లో రెగ్యులర్‌గా చదివిన, ఎక్కువ అనుభవం కలిగిన అర్హులైన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందినట్లు తేలితే వారిపై చర్యలు తీసుకుని, అర్హులైన స్థానిక అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉదయ్ భాస్కర్, నగర సహాయ కార్యదర్శి జువ్వాజీ తిరుపతి, నాయకులు రమేష్, రవీందర్, అవినాష్, అఖిల్, నరేందర్, ఉమేష్, చందు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జశ్వంత్ కుటుంబానికి అండగా ఉంటా

- రైతు రుణ విమోచన (ఫైనాన్స్) మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు
- హైదరాబాద్ బైక్ ప్రమాదంలో కొరిక్షాల యువకుడి మృతి - మృతదేహానికి నివాళులు



జశ్వంత్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు

మొగులపల్లి, నేటిధాత్రి:

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరిక్షాల గ్రామానికి చెందిన యువకుడు, గ్రామ మాజీ సర్పంచ్ దానబోయిన రాములు కుమారుడు జశ్వంత్ హైదరాబాద్‌లో ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర బైక్ ప్రమాదంలో అకాల మృతి చెందాడు. జశ్వంత్ మృతి వార్త తెలియగానే గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన (ఫైనాన్స్) కమిషన్ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ నాగర్ల వెంకటేశ్వరరావు సోమవారం కొరికిశాలకుకు చేరుకున్నారు. జశ్వంత్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఆయన మాజీ సర్పంచ్ దానబోయిన రాములు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ విషాద సమయంలో కుటుంబానికి అండగా ఉంటానని, అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొడారి రమేష్, చదువు అన్నారెడ్డి, నరహరి వెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జోరుక సదయ్య, పెంతల రాజేందర్ రెడ్డి, నేర్పటి శ్రీనివాస్, నల్లబీమ్ మల్లయ్య తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిల్లా బిజెపి అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్ నిర్మల

నారాయణ నివాసంలో సత్యసాయి పూజలు భజనలు

వనపర్తి, నేటిధాత్రి:

వనపర్తి జిల్లా కేంద్రం జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ నివాసంలో సోమవారం ఉదయం వనపర్తి శ్రీ సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి బాబా పూజలు అభిషేకాము మున్సిపల్ కౌన్సిలర్ డి నారాయణ నిర్మల నివాసంలో భజన ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవా సంస్థ కన్వీనర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 14న ప్రపంచవ్యాప్తంగా సత్య సాయి బాబా జన్మదిన వేడుకల సందర్భంగా అఖండ భజనలు ఉంటాయని తెలిపారు .వనపర్తి జిల్లా కేంద్రంలో సత్యసాయి మందిరంలో ప్రత్యేక పూజలు ఈనెల 14న మందిరంలో అఖండ భజనలు అభిషేకాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సత్యసాయి కృపకు పాత్రులు కావాలని రమేష్ రెడ్డి కోరారు జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ తన నివాసంలో శ్రీ సత్యసాయి పూజ భజన ఏర్పాటు చేయాలని తాను అడిగిన వెంటనే వనపర్తి సత్యసాయి సేవా సంస్థ పట్టణ కన్వీనర్ రమేష్ రెడ్డి స్పందించి మా నివాసంలో సత్య సాయిబాబా భజన పూజలు ఏర్పాటు చేసిశీ దుకు ప్రజలకు సాయి భక్తులకు జర్నలిస్ట్ రమేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు



పి ఎం మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మార్వో ఎంపీడీవో కు వినతి పత్రం

గణపురం, నేటిధాత్రి:

గణపురం మండలం కేంద్రంలో పీఎం మోడల్ స్కూల్ టీచర్ల నిరసన తాసిల్దార్ ఎంపీడీవో కి వినతి పత్రం సమర్పణ ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలి అంటూ ఘనపురం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాజ్లీలు ధరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా రెండోదశ నిరసనలో భాగంగా మండల అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ మోడల్ స్కూల్ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు మండల రెవెన్యూ అధికారి తాసిల్దార్ కి ఎంపీడీవోకి వినతిపత్రం అందజేయడం జరిగింది. తమ ముఖ్యమైన సమస్యలు అయినా 010 ద్వారా వేతనాలు చెల్లించాలని ఇంటర్ వరకు బోధిస్తున్న పేజీలకు జేఎల్ స్కేల్ వర్తింపజేయాలని లని 317 జీవోను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, చాలా కాలంగా స్కూళ్లలో తాత్కాలికంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులను పర్మినెంట్ చేయాలని, హెచ్ బి టి లకు 35 వేల రూపాయల శాలరీ ప్రకటించాలని ,కారుణ్య నియామకాలు కల్పించాలని మరియు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సమస్యలు అన్నిటిని పరిష్కరించి మోడల్ స్కూల్ లను వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తమ ఈ న్యాయమైన డిమాండ్లు సాధన కోసం ఈనెల 4 మరియు 5 తేదీలలో జిల్లా స్థాయిలో వినతి పత్రాలు అందించి నవంబర్ 17వ తేదీన రాష్ట్రస్థాయిలో ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని మోడల్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు ఇవ్వడం జరిగింది

జైపూర్‌లో ఉపాధి హామీ పథకం మేట్స్‌కు శిక్షణ

మేట్స్ విధులు,బాధ్యతలపై అవగాహన కల్పించిన అధికారులు

జైపూర్,నేటిధాత్రి:

జైపూర్ మండలంలోని 20 గ్రామ పంచాయతీలకు చెందిన పాక్షిక నైపుణ్యం కలిగిన ఉపాధి హామీ పథకం మేట్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సోమవారం జైపూర్ రైతు వేదికలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపురావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ శిక్షణకు శిక్షకుల శిక్షణాధికారిగా నీడీసీఎల్ఆర్‌సీ నోడల్ అధికారి సీహెచ్. సదానంద్ హాజరై మేట్స్ విధులు,బాధ్యతలపై అవగాహన కల్పించారు.ఉపాధి హామీ పథకంలో భాగంగా జాబ్ కార్డుల నవీకరణ, ఎన్ఎంఎంఎస్ ద్వారా కూలీల హాజరు నమోదు,ఈ-కేవైసీ ప్రక్రియలను వివరించారు.విధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పనుల పర్యవేక్షణపై సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ,ఈసీ, సాంకేతిక సహాయకులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ సహాయ ఇంజినీర్‌తో పాటు వివిధ గ్రామ పంచాయతీల మేట్స్ పాల్గొన్నారు.



గుండాల మండలాన్ని కరువు జాబితాలో చేర్చకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం

కరువు మండలంగా గుండాలను ప్రకటించాలని ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బీఆర్ఎస్ నేతలు



గుండాల,నేటిధాత్రి :

గుండాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నాయకులు తెల్లం భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, పార్టీ మండల నాయకులుగడ్డం వీరన్న లు అన్నారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం గుండాల తాసిల్దార్ కార్యాలయంలో మెమొరండాన్ని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 365 మండలాలను కరువు జాబితాలో చేర్చి కరువు కోరల్లో ఉన్న గుండాల మండలాన్ని మాత్రం కరువు జాబితాలో చేర్చకపోవడం మండలంలో ఉన్న రైతులకు అన్యాయం చేయడమేనని అన్నారు. రాష్ట్రంలో రైతులు కరువుకోరాల్లో కష్టాలలో ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులు ఢిల్లీలో యాత్రలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గుండాల మండలాన్ని కరువు మండలాల జాబితాలో చేర్చకపోతే పెద్ద ఎత్తున పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తిరుకోల్లూరి రాము, వట్టం రవి, తాటి కృష్ణ, నిట్ట రాములు, గోగ్గేల లక్ష్మీనారాయణ, జాడి ప్రభాకర్,గోగేల రాంబాబు, గొల్లపల్లి రమేష్, కుంజ సుధాకర్, గూగులోతు కాలు, తాటి పాపారావు, బొమ్మెర్ల శ్రీనివాస్, బొమ్మెర్ల పద్మారావు, బొమ్మెర్ల సతీష్, కొమ్మర్ల రవి, గూగుల్ వీరు, శీలం మహేందర్, మోకాళ్ళ నరేష్, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రసాద్, కుంజ శోభన్ బాబు, తాటి పాపారావు, దానసరి భాస్కర్, జనగం ఆగయ్య, ముఖ్య సక్కు, ప్రకాష్, గోగేల రమేష్, జోగా నాగేశ్వరరావు, బొమ్మెర్ల మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీ పిల్లలకు ఆట వస్తువులు, వాటర్ బాటిళ్ల పంపిణీ

విదిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం



నేటిధాత్రి, నర్సంపేట:

పుట్టినరోజు వేడుకలను సేవా కార్యక్రమంతో నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సంపేట గ్లోరీ ఆదర్శంగా నిలిచింది. నల్ల వంశీకృష్ణారెడ్డి–హర్షిత దంపతుల కుమారుడు విదిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సోమవారం పట్టణంలోని 4వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు రూ. 5 వేల విలువైన ఆట వస్తువులు, వాటర్ బాటిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు మోతె ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రోజుల్లో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి నల్ల సుధాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు జి. శోభ, ఉపాధ్యాయురాలు ఎం.పద్మ, అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి, ఆయా సునీత, దేవరకొండ సాహితి తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి:కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ జిల్లా ప్రతినిధి,నేటిధాత్రి:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 198 అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 69, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 32, ఉపాధి శాఖ 12,లీడ్ బ్యాంక్ 12 ,రాగా ఇతర శాఖలకు సంబంధించి మరో 73 అర్జీలు అందినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ పేర్కొన్నారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, మున్సిపల్, లీడ్ బ్యాంక్ ,ఉపాధి శాఖలకు సంబంధించిన సమస్యలతో పాటు వృద్ధుల తమ సమస్యల పరిష్కారం కోసం అధిక సంఖ్యలో అర్జీలు సమర్పించారు.ప్రజావాణి సమస్యల పై వచ్చిన పిటిషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎల్. కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, డియార్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈఓ వసంత, హౌసింగ్ పీడీ శ్రీవాణి, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రాజిరెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ విశ్వప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రులు తప్పని సరిగా నమోదు చేసు కోండి

కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట నేటిధాత్రి:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడి ఓటు ఎంతో విలువైనదని అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ తప్పనిసరిగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో కలిసి పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ఓటు నమోదు గురించి వివరించి ఓటును నమోదు చేసుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు ఓటు నమోదు ప్రక్రియ నవంబర్ 6 తో ముగుస్తుందని మండలంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రుల ఓటు నమోదు చేయించడంలో కీలక పాత్ర పోషించా లన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువత కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను పట్టభ ద్రులకు వివరించి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు చిందం సాయికుమార్ మైలారం ఉపసర్పంచ్ మస్కే కుమారస్వామి నాయకులు తడుక కుమారస్వామి శ్రీనివాస్ గోడిశాల రాజేందర్ సుకుమార్ శివ సుమన్ సుధాకర్ పాల్గొ న్నారు

పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- పట్టభద్రుల మద్దతు బీఆర్ఎస్‌కే: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



శేరిలింగంపల్లి, నేటిధాత్రి:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకునేలా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి చందానగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోంది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై డివిజన్ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంపై చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ పట్టభద్రుల ఓటరు నమోదు చేసుకోవడానికి సమయం తక్కువగా ఉన్నందున నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డివిజన్ పరిధిలో 3 వేల నుంచి 4 వేల వరకు పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు.

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతోందని, పట్టభద్రుల మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రతి నాయకుడు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఉమ్మడి చందానగర్ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు గీతాంజలి విద్యార్థినులు

వర్చువల్‌గా అభినందించిన చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు



నర్సంపేట, నేటిధాత్రి:

తెలంగాణ రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా వోక్సిన్ యూనివర్సిటీలో ఈ నెల 4, 5 తేదీల్లో నిర్వహించనున్న అస్మిత రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడా పోటీలకు గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థినులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన మద్దుకూరి గాయత్రి, బానోతు శ్వేశ్విక, మేడబోయిన హర్షిత, ఎల్లందుల వెన్నెల, మందాల స్నిగ్ధలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ అండ్ వ్యవస్థాపకులు డాక్టర్ వేములపల్లి సుబ్బారావు వారిని వర్చువల్ విధానంలో ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ.. బాలికలు, మహిళలను క్రీడారంగంలో ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల క్రీడా శాఖల ఆధ్వర్యంలో 'ఖేలో ఇండియా'లో భాగంగా ఈ అస్మిత క్రీడలను నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థినులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమని, పోటీల్లో క్రమశిక్షణతో ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజి స్కూల్ అడ్వైజర్ రంగనాథ్, ప్రిన్సిపల్ జంగా సింహాద్రి, అకాడమిక్ డీన్ గంధం స్వాతి దేవేందర్, హెచ్‌ఆర్ రాయబోస్, వ్యాయామ ఉపాధ్యాయులు యాట రవికుమార్ ముదిరాజ్, వర్స అఖిల, ఉదయ్, దినేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి

అధికారులకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం




నేటిధాత్రి, వనపర్తి:

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరం పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్‌కుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఫిర్యాదుల పరిష్కార వివరాలను సంబంధిత దరఖాస్తుదారులకు తెలియజేయడంతోపాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. సంబంధిత శాఖ పరిధిలో లేని అర్జీలను ఆయా శాఖలకు పంపించాలని, పరిష్కరించలేని అంశాలపై నిబంధనలను దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు.

జిల్లా ప్రజావాణిలో 38 దరఖాస్తులు, ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో మూడు దరఖాస్తులు అందాయి. కార్యక్రమంలో డీఆర్వో రాంరెడ్డి, జడ్పీ సీఈవో యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



వీణవంక,నేటిధాత్రి:

వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డివల్లి గ్రామం నుండి హిమ్మత్‌నగర్ క్రాస్ వరకు ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రోడ్డు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించి, రోడ్డు మరమ్మతుల పనులను త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియజేసినారు

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జల మొగిలయ్యతో పాటు గ్రామ వార్డు మెంబర్లు ఐలవేణి కుమారస్వామి,నరుకుడి రమేష్, గెల్లు అశోక్, కొలిశెట్టి సుమన్ ఉన్నారు.

నర్సంపేట మున్సిపాలిటీలో సాంకేతిక సమస్యల కలవరం

- కమిషనర్ డిజిటల్ కీ, లాగిన్‌లు పనిచేయక నిలిచిన సేవలు
- జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇంటి నెంబర్ల జాప్యంతో ప్రజల ఇబ్బందులు, ప్రజావాణిలో ఫిర్యాదు



నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేట పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ డిజిటల్ కీ మరియు లాగిన్‌లు పనిచేయకపోవడం వల్ల ప్రజలకు అందాల్సిన సేవలు నిలిచిపోయి తీవ్ర జాప్యం జరుగుతోందని, దీనివల్ల సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో అధికారులకు వారు అధికారికంగా ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాదాసి, కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో కమిషనర్ డిజిటల్ కీ మొరాయించడంతో జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇంటి నెంబర్ల డిఎండి అప్రూవల్స్ నిలిచిపోయాయని తెలిపారు. వివిధ ప్రభుత్వ సేవలు, అధికారిక ధ్రువీకరణ పత్రాలు, భవన నిర్మాణ అనుమతులు, ఇతర అత్యవసర పరిపాలన కార్యకలాపాలు సకాలంలో పూర్తి కాకపోవడంతో పనుల నిమిత్తం మున్సిపల్ కార్యాలయానికి వస్తున్న ప్రజలు తీవ్ర అష్టకష్టాలు పడుతున్నారన్నారు.

సాంకేతిక సమస్యల కారణంగా మున్సిపల్ సేవలు స్తంభించిపోవడంతో దరఖాస్తుదారులు రోజువారీ పనులు మానుకుని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని వాపోయారు. ఇప్పటికైనా నర్సంపేట మున్సిపల్ అధికారులు మరియు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, డిజిటల్ కీ, లాగిన్‌ల సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ధ్రువీకరణ పత్రాలను తక్షణమే క్లియర్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రాజకీయ ప్రయోజనాల కోసం కార్మికుల సొంతింటి కలను ఆపొద్దు


సిఐటియు జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి



నేటిధాత్రి/ శ్రీరాంపూర్ :

సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడంలో రాజకీయ ప్రయోజనాల కోసం జాప్యం చేయొద్దని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) జనరల్ సెక్రటరీ తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం శ్రీరాంపూర్‌లోని ఎస్ఆర్‌పీ ఓసీలో కస్తూరి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన బ్రాంచ్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. కార్మికుల సొంతింటి కల కోసం గత నాలుగేళ్లుగా పోరాటాలు చేసి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ద్వారా ప్రకటన చేయించడంలో సఫలమయ్యామని తెలిపారు. అయినప్పటికీ రాజకీయ కారణాలతో ఆలస్యం చేస్తే వినూత్న తరహా పోరాటాలకు సిద్ధమవుతామని స్పష్టం చేశారు.ప్రభుత్వ రంగ సంస్థల్లో రాజకీయ జోక్యం పెరగడం వల్ల సంస్థల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ జోక్యంతో సింగరేణి ఆర్థికంగా నష్టపోయిందని, అదే విధానాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం సరికాదన్నారు. కార్మికుల చిన్నచిన్న తప్పిదాలకే నోటీసులు జారీ చేసే అధికారులు, సంస్థకు వేల కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బొగ్గు ఉత్పత్తిపై సమీక్షల కంటే బకాయిల వసూళ్లపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రాజకీయ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగాల భర్తీ, వైద్య కారణాలతో ఉద్యోగాల కల్పనలో అనర్హత నిర్ణయాల విషయంలో జోక్యం చేసుకుంటూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులపై ప్రేమ ఉందని చెప్పే బీజేపీ నాయకులు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి 12వ వేతన కమిటీ ఏర్పాటుపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి నుంచి రావాల్సిన డివిడెండ్లపై చూపుతున్న శ్రద్ధ, సంస్థకు రావాల్సిన బకాయిల వసూళ్లపై చూపడం లేదని ఆరోపించారు. సింగరేణి గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినందున అన్ని కార్మిక సంఘాలకు సమాన హోదా కల్పించాలని, అన్ని సంఘాలతో సమావేశాలు నిర్వహించే అంశంపై యాజమాన్యం ఆలోచించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్, పిట్ సెక్రటరీ సీపతి బానేష్, రాష్ట్ర నాయకులు సరహరి రావు, బ్రాంచ్ నాయకులు మేల్లం శ్రీధర్, అఖిల్, బొజ్జ నవీన్, జగన్మోహన్ రెడ్డి, చిగురు లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు



నర్సంపేట, నేటిధాత్రి:

నర్సంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. నవంబర్ 3వ తేదీ నుంచి 6వ తేదీ వరకు కళాశాల వాణిజ్యశాస్త్ర విభాగం, ఎన్‌సిసి విభాగాల సంయుక్త సౌజన్యంతో ఔటర్‌రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. బి.కాం కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు ఎన్‌సిసి విద్యార్థులు తమ సాంకేతిక, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని ఉపయోగించి అర్హులైన పౌరులకు ఆన్‌లైన్ ద్వారా ఉచితంగా ఎమ్మెల్సీ ఓటరు దరఖాస్తులను పూర్తి చేస్తారని చెప్పారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంతో పాటు, వారు తరగతి గదిలో నేర్చుకున్న నైపుణ్యాలను సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు.పట్టభద్రులైన అర్హులైన పౌరులందరూ ఈ ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దరఖాస్తుదారులు తమ డిగ్రీ మెమో, ఆధార్ కార్డు, ఓటరు ఐడీ, నెంబర్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో కళాశాలకు రావాలని సూచించారు. మరింత సమాచారం కోసం ఎన్‌సిసి కేర్ టేకర్ డాక్టర్ రాజీరును సంప్రదించవచ్చని తెలిపారు.



- Violence and Physical Attacks During Local Body Elections
- Matter Reaches the Supreme Court
- Mutual Accusations Regarding Responsibility for the Attacks
- YSRCP Claims 63% of Candidates Prevented from Filing Nominations
- Chandrababu Denies Obstruction, Calling the Allegations False
- Police Accused of Favoring the Ruling Party
- Politics of Violence Compounded by the Impact of Cyclone Arnab
- Lives of Ordinary Citizens Thrown into Turmoil amidst a Political Whirlpool



Anarchic Politics in Andhra Pradesh

NetiDhathri , Hyderabad :

The ongoing nomination process for local body elections in Andhra Pradesh—covering both urban local bodies and rural ZPTC/MPTC constituencies—has ignited a major political storm, marked by intense tension, physical assaults, and a legal battle that reached the Supreme Court. Incidents such as the obstruction of candidates and the tearing up of nomination papers have caused widespread unrest across the state. Since the nomination process began on October 16, clashes have erupted in several districts. According to Andhra Pradesh Director General of Police (DGP) Harish Kumar Gupta, at least 31 election-related violent incidents were recorded across 13 districts during the nomination phase. Of these incidents, 22 involved direct physical attacks or clashes, while 9 involved the forcible snatching or tearing up of nomination papers. Tensions were particularly high in the Rayalaseema and Palnadu regions. In Punganur, the convoy of YSR Congress Party MP P.V. Mithun Reddy was attacked with stones and sticks. In Rayachoti, several vehicles were set on fire during clashes between rival factions. Serious confrontations were also reported in and around Tadipatri, Tirupati, Kadapa, Dharmavaram, Allagadda, and Gooty. In places like Chittoor and Dharmavaram, videos went viral on social media showing nomination papers being forcibly snatched from the hands of female candidates—who were on their way to file their nominations—and torn to pieces. There were also allegations that a police officer pointed a gun at a candidate running for the position of municipal chairperson in Jammalamadugu.

Mutual Accusations

Major political parties have traded sharp criticisms, each blaming the other for the irregularities that occurred during the nomination process. The YSR Congress Party (YSRCP) alleged that members of the ruling NDA alliance—led by the Telugu Desam Party (TDP)—physically obstructed its candidates. The YSRCP claimed that 63% of its intended candidates across 19 municipal bodies were intimidated and prevented from filing their nominations. It further alleged that the police force acted in a biased manner, effectively supporting the attacks carried out by the ruling alliance. YSRCP leaders pointed out that, due to the absence of any opposing candidates, the ruling alliance secured victories—unopposed—in all 44 wards of Rayachoti and in 63 out of 66 divisions of the Kadapa Municipal Corporation. Chief Minister N. Chandrababu Naidu and TDP representatives have categorically rejected these allegations. The Chief Minister countered by stating that the YSRCP, fearing defeat, deliberately arrived at the nomination centers armed with weapons to incite violence; he further accused the party of subsequently approaching the courts to stage a drama, portraying themselves as victims. Chandrababu Naidu cited nomination statistics to refute claims of obstruction, pointing out that a total of 51,902 nominations were filed for 9,829 MPTC seats across the state—with the TDP-led alliance filing 27,772 and the opposition YSRCP successfully filing 20,556—thereby proving that the allegation of candidates being prevented from filing is false.

YSRCP Approaches the Supreme Court

The YSR Congress Party (YSRCP) approached the Supreme Court regarding the extraordinary situation that had unfolded on the ground. Upon hearing the petition, the Supreme Court remarked that free and fair elections are a fundamental right guaranteed by the Constitution. The Court directed the State Election Commission (SEC) to consider extending the deadline for filing nominations in municipalities where the process had been obstructed by violence, and also ordered a stay on the release of the final list of candidates. Furthermore, the Court instructed the Director General of Police (DGP) to ensure the installation of CCTV cameras at nomination centers and to provide robust security. In compliance with the Supreme Court's directives, the deadline for filing nominations was extended until October 24 for the Kadapa Municipal Corporation, the Rajampet and Mydukur municipalities, and the Tirupati Municipal Corporation. Subsequently, on October 27, the Supreme Court closed the petition, wishing all candidates the best and encouraging them to participate in the electoral contest.

Revision of Polling Dates

Taking into account the directives from the courts as well as the conditions arising from Cyclone 'Arnab' in the state, State Election Commissioner Anil Chandra Punetha revised the polling dates for the local body elections. Accordingly, polling for urban local bodies will take place on November 1 (with counting scheduled for November 3). Polling for MPTC and ZPTC elections has been rescheduled from November 3 to November 5. If any re-polling is required for these, it will be held on November 6, followed by the counting of votes and the announcement of results on November 7.

The Struggle for Caste Dominance as a Root Cause of Violence

Political analysts and social scientists strongly argue that the tensions and unrest in Andhra Pradesh's politics are driven more by caste equations and the struggle for caste dominance than by ideological differences. A look at the state's political history reveals that power has largely revolved around two dominant social groups. It is an open secret that political power in Andhra Pradesh has, for decades, remained concentrated within these two influential communities. On the ground, the Telugu Desam Party is perceived as primarily representing one social group (the Kamma community), while the YSR Congress Party is seen as representing another (the Reddy community). Because each group expects its own members to secure positions, government contracts, and preferential treatment whenever there is a change in administration, the rivalry between them often escalates into intense tension during elections. The dominance of the Reddy community in the Rayalaseema region, and that of the Kamma and Kapu communities in Coastal Andhra, largely dictates electoral outcomes. An inherent intolerance toward the rise of candidates from rival social groups within their respective strongholds serves as the foundation for election-related violence.

The Kapu Community as a Formidable Force

The Kapu community, which holds a pivotal position in terms of population in the state, has emerged as a force capable of altering the course of politics. The advent of the Jana Sena Party and the formation of the alliance (TDP–JSP–BJP) have completely transformed the political landscape. These shifts have brought new caste-based conflicts and power struggles to the fore, even in regions that were previously neutral. In contemporary politics, parties have set aside ideological commitments; instead, they field candidates based primarily on which caste holds the largest population in a given constituency. Consequently, election campaigns revolve not around development or policy agendas, but around divisive politics—categorizing people as "one of our own" versus "someone from another caste." Naturally, this fosters unrest among different social groups. There are also allegations that the ruling parties ensure that key positions within the police force and local administration are filled by individuals from their own social groups. When the very institutions tasked with upholding the law fall under the influence of caste, there is a growing fear that victims will be denied justice—a situation that often leads to unrest and violence. In Andhra Pradesh, caste is not merely a social identity; it is a tool used to secure political power and economic resources. Analysts warn that as long as political parties exploit caste—not merely for securing votes, but to establish material dominance—such unrest will continue to persist. This situation will only change when voters become better educated and more politically conscious, choosing candidates based on their individual merit rather than their caste. For decades, political power in Andhra Pradesh has remained concentrated primarily within the Kamma and Reddy communities, as well as the increasingly influential Kapu community. Meanwhile, the Backward Classes, who constitute a large segment of the population, have been divided into vote banks for the two major political parties.

Social Revolution through Land Reforms

Even as the influence of the Brahmin community was waning in Andhra Pradesh politics, P. V. Narasimha Rao—hailing from this very community—emerged as a preeminent leader who went on to shape the nation's politics. He served as the Chief Minister of Andhra Pradesh between 1971 and 1973, and later, in 1991, assumed the office of the Prime Minister of India, becoming the architect of the country's economic reforms. It is noteworthy that he remains the only person from Andhra Pradesh to have ever held the position of Prime Minister. In the current political landscape of Andhra Pradesh, the Brahmin community is no longer in a position to directly dictate the struggle for power. Due to their relatively small population, major political parties allocate election tickets to them only in specific constituencies—typically urban areas with a higher concentration of Brahmin voters, such as Vijayawada Central or Visakhapatnam. As contemporary politics revolves primarily around muscle power, financial resources, and caste-based equations, the community's political relevance is now largely confined to its status as a social group that benefits from state-run welfare corporations. The land reforms introduced after independence brought about not just economic change, but a profound social revolution. By distancing the Brahmin community from land ownership and pushing them toward urban centers, these reforms effectively ended their political dominance. Conversely, these same laws enabled the Reddy and Kamma communities—who gained control over rural lands—to rise to a position where they continue to dominate the politics of Andhra Pradesh to this day. From Intellectual Governance to **Hegemonic Politics**

The power or influence of the Brahmins was not rooted in land or material wealth. Their strength was primarily cantered on intellectual capital, knowledge of the law, and administrative skills. In the politics of that era, they possessed no fixed assets—such as industries, mining interests, or real estate—that could be seized or lost; consequently, there was no impetus for conflict. In contrast, while the leaders from the Reddy and Kamma communities were educated, their core strength and standing were anchored in land ownership and rural hegemony. Since land is a tangible, physical resource, any attempt by one party to seize another's land or regional influence—or conversely, to defend such holdings—inevitably led to physical violence. Brahmin leaders generally conducted politics from cities or urban centres; they lacked the local networks of loyalists or the entrenched factional rivalries found in villages. Leaders from the Reddy and Kamma communities, however, hailed from rural backgrounds. Long before independence, these groups were already embroiled in internal factional feuds over village leadership, control of water resources, and territorial boundaries. When democracy arrived and these individuals entered the electoral arena, those long-standing animosities and feuds took on a political dimension, evolving into intense, party-based tensions. In the early years following independence, voter turnout was low, and there was limited political consciousness among the public; people tended to follow the directives of their leaders. By the 1970s, however, awareness grew among the marginalized sections and the Dalit community, and democracy began to take deeper root. As the competition for power intensified, securing votes through mere 'intellectual discourse' became difficult. Leaders began to strategically employ 'muscle power'—using force to intimidate rival groups while ensuring their own supporters reached the polling booths. Even educated leaders found themselves compelled to accept this system in order to secure victory.

Rampant Lawlessness

Following the 1980s and 90s, the economy of Andhra Pradesh underwent a rapid transformation. Politics ceased to be merely a platform for enacting laws; it evolved into a powerful force controlling contracts, liquor syndicates, real estate, mining operations, and vast empires of private educational institutions. Educated leaders from the landed gentry adopted corporate-style strategies to seize these new economic resources. This gave rise to an increase in "white-collar" violence and lawlessness—tactics that included sabotaging the businesses of rivals, issuing threats, and weaponizing the police apparatus to file criminal cases. In contrast, the older generation of Brahmin leaders remained committed to the ideology and discipline of the Congress party, adhering to a culture where they would step down from their positions if directed to do so by the party high command. Over time, however, leaders began to cultivate personality cults and build their own personal empires. A belief took deep root among their followers that "only if our leader remains in power will our social group and our business interests be protected." Consequently, the loss of power—or the arrival of an election—is now perceived as a life-or-death matter, frequently triggering violence.

The Politics of Economic Gain

While education may foster individual refinement, the economic incentives and social pressures inherent in the political system often dictate the use of violence. During the era of Brahminical influence, politics remained largely confined to the realm of intellectual discourse, primarily because this group lacked dominance over substantial material assets. In contrast, when leaders from the Reddy and Kamma communiti es—who were equally well-educated—ascended to power, they brought with them vast financial empires, a legacy of decades-long struggles for rural hegemony, and strategic political maneuvering. These factors contributed to an escalation of violence, both within legislative bodies and on the streets. Although the Backward Classes (BCs) constitute a numerically significant social segment in Andhra Pradesh, they remain fragmented across various castes; this lack of unity has relegated them to the status of secondary-tier leaders. In recent times, political parties have prioritized immediate welfare measures—such as direct cash transfers and subsidies channelled through various corporations—over fostering long-term economic and political empowerment (such as ensuring an equitable share in political power or facilitating the establishment of industries). Consequently, the BCs are reduced to mere beneficiaries of state largesse, rather than being empowered to emerge as rulers themselves. Furthermore, while reservations for the BCs exist in local government elections (panchayats and municipalities), political parties remain reluctant to allocate seats in legislative bodies—such as the State Assembly and Parliame nt—in proportion to their actual population share. In general constituencies, the majority of party tickets are allocated to the wealthy and dominant social groups. In Andhra Pradesh politics, the Backward Classes (BCs) have remained merely "kingmakers"—possessing the power to decide who wins—but have failed to transform their significant numerical strength into a cohesive political force, which is why they have not been able to become "kings" (rulers) themselves.

భవిత సెంటర్ల ద్వారా భవిష్యత్తు మార్చుకోవాలి : వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద



- సమ్మిళిత విద్యపై ప్రత్యేక అవసరాల పిల్లలు కలిగిన వారికి జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం
- ప్రతి పాఠశాలలో 21 రకాల వైకల్యాల గుర్తింపునకు స్క్రీనింగ్:డిఈఓ ప్రశాంత్ రెడ్డి
- దివ్యాంగ విద్యార్థులకు వ్యక్తిగత విద్యా ప్రణాళిక అమలు
- ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్



వరంగల్ జిల్లా ప్రతినిధి/నర్సంపేట,నేటిధాత్రి:

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, దివ్యాంగ విద్యార్థులను మనోధైర్యంతో జీవనాన్ని సాఫల్యం చేసుకొనుటకు భవిత సెంటర్ల ద్వారా విద్యను అందజేస్తున్నామని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద తెలిపారు. వరంగల్ ఆకుతోట కన్వెన్షన్ హాల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సంబంధించి జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

ఉపాధ్యాయులు, సమాజంతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కూడా దివ్యాంగ పిల్లల పెంపకంలో, వారికి సకల సదుపాయాలు కల్పించడంలో చొరవ చూపాలని కోరారు.సమ్మిళిత విద్యలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని పిల్లల సమస్యలు అవసరాలను అర్థం చేసుకొని పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయులు, ఐ.ఇ.ఆర్.పిలు ఇతర నిపుణులతో సమన్వయంతో పనిచేయాలని కోరారు. స్టీఫెన్ హాకింగ్, న్యూటన్, ఐన్‌స్టీన్ లాంటి వ్యక్తులు వివిధ వైకల్యాలు ఉన్నవారేనని, వారు జీవితంలో నమున్నత స్థానం సంపాదించారని, ఒలింపిక్స్ లో పథకం సాధించిన దివ్యాంగురాలు దీప్తి జీవాంజిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

దివ్యాంగ హక్కుల చట్టం 2016 ప్రకారము దివ్యాంగ పిల్లలకు ఇతర పిల్లలతో సమానంగా విద్య,ఉపాధి, ఆరోగ్యం, సామాజిక జీవనం మరియు ప్రజా సేవలను పొందే హక్కు ఉందన్నారు.ప్రత్యేక అవసరాలు గల పిల్లలు సమాజంలో సమాన హక్కులు గౌరవం మరియు అవకాశాలతో జీవించేలా చేయడంలో సమాజం పాత్ర ఎనలేని దని, దివ్యాంగత పై ఉన్న అపోహలు వివక్షతను తొలగించి పిల్లలను సమాజంలోని అన్ని కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ సత్య శారద కోరారు.వరంగల్ జిల్లా విద్యాశాఖాధికారి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ సమ్మిళిత విద్య అనేది ప్రత్యేక అవసరాలు గల పిల్లలను ఇతర పిల్లలతో కలిసి ఒకే పాఠశాల వాతావరణంలో సమాన అవకాశాలను విద్యను అభ్యసించే విధానమని, పిల్లలందరికీ వివక్ష లేకుండా విద్యా హక్కును కల్పిస్తూ వారి సామర్థ్యాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు సహాయ పడుతుందన్నారు.ప్రశస్తి యాప్ ద్వారా పాఠశాలలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను ప్రారంభ దశలో గుర్తించడానికి మరియు స్క్రీనింగ్ చేయడానికి ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా చొరవ చూపాలన్నారు. విద్యార్థులందరి వినికిడి, దృష్టి, శారీరక, మేధో, అభ్యాస,భాషా మొదలైన 21 సమస్యలను ప్రాథమికంగా తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయాలని, అవసరమైన విద్యార్థులను తగిన సహాయానికి రిఫర్ చేయాలని కోరారు.

కార్యక్రమ సమన్వయకర్త, ఇంక్లూసివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 18 మంది స్పెషల్ ఎడ్యుకేటర్స్, 17 మంది ఐ ఈ ఆర్ పి లు, ముగ్గురు ఫిజియో థెరపిస్టులు ఉన్నారన్నారు.ప్రతి పిల్లవాడి ప్రస్తుత సామర్థ్యాలు, అవసరాలను ఆధారంగా చేసుకుని వ్యక్తిగత విద్యా ప్రణాళికను రూపొందిస్తారని తెలిపారు. చదవడం,రాయడం, అక్షరాలు, సంఖ్యలు, ప్రాథమిక గణిత నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తారన్నారు.సోమవారం నుండి శుక్రవారం వరకు భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి వ్యక్తిగత అవసరాలు సామర్థ్యాలు, ప్రస్తుత స్థాయికి అనుగుణంగా ప్రత్యేక విద్యా శిక్షణ అందించడం జరుగుతుందన్నారు.ఇంటి వద్ద విద్య అనేది కూడా అందిస్తారని, తీవ్రమైన లేదా బహుళ వైకల్యాల కారణంగా పాఠశాలకు ప్రతిరోజు హాజరు కాలేని పిల్లలకు ఇంటి వద్దనే విద్యా మరియు అభివృద్ధి సంబంధిత శిక్షణను అందించే విధంగా ప్రత్యేక ఉపాధ్యాయులు మార్గదర్శకం చేస్తారనితెలిపారు. పిల్లలకు అవసరమైన సహాయ పరికరాలను గుర్తించి అంచనా వేసి అందించేందుకు బెంగళూరు వారి ద్వారా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల అవసరాన్ని బట్టి వీల్ చైర్, ట్రై సైకిల్స్, వాకింగ్ ఎయిడ్ వినికిడి పరికరాలు వంటి సహాయక పరికరాల కోసం ఈ శిబిరం ఏర్పాటు చేయబడుతుందని,

జిల్లాలోని ప్రతి మండలంలో వారానికి రెండుసార్లు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు అందించే విధంగా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని,

పిల్లల శారీరక సామర్థ్యం కదలికలు మరియు మోటార్ నైపుణ్యాలను మెరుగు పరచడానికి అవసరమైన తగిన వ్యాయామాలు మరియు శిక్షణ అందిస్తారు. పిల్లలు అవసరాన్ని బట్టి తల్లిదండ్రులకు ఇంటి వద్ద చేయాల్సిన వ్యాయామాలపై కూడా సూచనలు ఇస్తారని డాక్టర్ కట్ల శ్రీనివాస్ తెలిపారు.స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ సంతోష్ నృత్యం ఆహుతులను ఆకట్టుకుంది. దివ్య అండ్ టీం పాటలు పాడారు. కౌన్సిలింగ్ సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి దివ్యాంగులకు సంబంధించిన పలు రకాల సమస్యల పరిష్కారంపై వివరించి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజారెడ్డి, విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ మహేష్ నాయక్, డిసిసిబి సెక్రెటరీ కృష్ణమూర్తి, ప్లానింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, ఏఎస్ఓ వేణు గోపాల్,జిల్లా సైన్స్ అధికారి సురేష్ బాబు, శ్రవణ్ కుమార్,కన్వీనర్లు బి. నరసింహారావు, వి.రామకృష్ణారెడ్డి, బి. ప్రసాద్ కో కన్వీనర్లు కృష్ణారెడ్డి, పిన్నింటి బాలాజీ రావు, అనుపమ, పరమేశ్వర్ రిసోర్స్ పర్సన్లు అనిల్ కృపాకర్, నరసింహ స్వామి శ్రీనివాస్ ప్రియాంక,మహేందర్ వరలక్ష్మి వ్యవహరించారు.వివిధ మండలాల ఎంఈఓ లు,600 మందికి పైగా విద్యార్థుల తల్లిదండ్రులు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీల్లో సత్తా.. రాష్ట్రస్థాయి వాలీబాల్‌కు ఎంపిక

- అండర్-14 విభాగంలో ప్రతిభ చాటిన మొగుళ్లపల్లి విద్యార్థి
- మేకల విష్ణువర్ధన్‌కు పాఠశాల ఉపాధ్యాయుల అభినందనలు



నేటిధాత్రి, మొగుళ్లపల్లి:

జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటిన మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న మేకల విష్ణువర్ధన్ అండర్-14 విభాగంలో తన ఆటతీరుతో ఆకట్టుకుని ఈ ఘనత సాధించాడు.

హనుమకొండలోని జేఎన్ఎస్ క్రీడా మైదానంలో గత నెల 31న నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడా పోటీల్లో వివిధ మండలాలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో మొగుళ్లపల్లి జడ్పీహెచ్ఎస్ నుంచి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడాంశాల్లో ఎనిమిది మంది విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు.

వాలీబాల్ అండర్-14 విభాగంలో విష్ణువర్ధన్ సర్వీసులు, స్మాష్‌లు, డిఫెన్స్‌తో ప్రతిభ చాటాడు. దీంతో ఎంపిక కమిటీ అతడిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా పాఠశాల పీడీ గుండెల్లి రాజయ్య హర్షం వ్యక్తం చేస్తూ..రాష్ట్రస్థాయిలోనూ ఇదే స్ఫూర్తితో రాణించి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. విద్యార్థి కృషితోపాటు ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విష్ణువర్ధన్‌ను పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ, ఉపాధ్యాయులు టి.వెంకన్న, వై.సురేందర్, ఏవీఎల్ కళ్యాణి, ఎం.రాజు, బి.కుమారస్వామి, కే.ప్రవీణ్, జి.విజయభాస్కర్, అటెండర్ ఎం.డి.మజహార్, తోటి విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం 50వ ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు.



చిట్యాల, నేటిధాత్రి:

జయశంకర్ జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ సృష్టి కర్త, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయా సాధన కోసం గత 50 సంవత్సరాలుగా ఆవిరామంగా కృషి చేస్తున్నా అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలుని ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్య అతిథిగా విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జాతీయ అవార్డు గ్రహీత పుల్ల మల్లయ్యలి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి కేక్ కట్ చేయగా మండల అధ్యక్షులు జన్నె యుగేందర్ 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ లు మాట్లాడుతూ 1976వ సంవత్సరములో అణగారిన వర్గాల ఆత్మ గౌరవం కోసం అంబేద్కర్ ఆలోచనలు సిద్ధాంతాలను యువతలోకి తీసుకెళ్ళాలనే లక్ష్యంతో స్థాపించబడిన అంబేద్కర్ యువజన సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకోవడం చరిత్రలో ఒక మైలు రాయిదాటిందన్నారు. నాటి నుండి నేటి దేశ రాష్ట్ర వ్యాప్తంగా దళితుల పై మహిళల పై జరుగుతున్న అనేక సంఘటనలపై సంఘం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఈ నెల 14న హైదరబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలనులి దళిత బహునుల నాయకులు మేదావులు విద్యావంతులు ఉద్యోగులు శ్రేయోభిలాషులు మిత్రులు వివిధ సంఘాల నాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు అంబేద్కర్ వాదులు మహిళలు కుల మతాలకు రాజాకీయ పార్టీలకు అతీతంగా అందరూ విచ్చసి ఉత్సవాలను విజయ వంతం చేయాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లయ్య అన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం భూపాల్ పెళ్లి నియోజకవర్గ కన్వీనర్ అరకొండ రాజయ్య చిట్యాల మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులు మంగళపెల్లి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల భద్రయ్య ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు, ఎంఎస్పి మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ వార్డు సభ్యులు పుల్ల నిర్మల సతీష్ కుమార్ శనిగరపు మొగిలి మైదానం కావ్య శ్రీకాంత్ అంబేద్కర్ వాదులు గురుకుంట్ల కిరణ్ మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు గుర్రపు రాజమౌళి గడ్డం సదానందం పార్లపల్లి కుమార్ కొర్రి సాంబశివుడు గుర్రపు శంకర్ అరకొండ రాకేష్ కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ అలర్ట్: సూర్యాపేట జిల్లా యంత్రాంగం హై అలెర్ట్.. విద్యా సంస్థలకు సెలవు!

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



సూర్యాపేట, నేటిధాత్రి:

మురుసు తుఫాన్ ముప్పు నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సెలవు ప్రకటించారు. సోమవారం జిల్లాపై మధ్యాహ్నం తర్వాత తుఫాన్ ప్రభావం చూపే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పోలీసు, రెవెన్యూ సహా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు అలర్ట్ గా ఉండాలని, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, తుఫాన్ వేల అప్రమత్తంగా ఉంటూ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

గిరిజన విద్యార్థులకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు

నేటి నుంచి 7 వరకు నిర్వహణ.. కొత్త నమోదు, సవరణలకు అవకాశం

సూర్యాపేట, నేటిధాత్రి:

జిల్లాలోని గిరిజన విద్యార్థుల కోసం నవంబర్ 2 నుంచి 7 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నారు. ఎంపిక చేసిన పాఠశాలల్లో కొత్త ఆధార్ నమోదు, వివరాల సవరణలు చేపట్టనున్నారు. విద్యార్థులు అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో శిబిరాలకు హాజరుకావాలని అధికారులు సూచించారు. మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు, తుంగతుర్తి, మఠంపల్లి, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట, మునగాల మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు. మరిన్ని వివరాలకు జిల్లా కోఆర్డినేటర్ కె. గణేష్ (90527 30082)ను సంప్రదించాలి.

హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదం.. బీటెక్ విద్యార్థి మృతి

- మొగుళ్లపల్లి మండలంలో విషాదం.. మరో విద్యార్థి పరిస్థితి విషమం
- కొరికిశాల మాజీ సర్పంచ్ కుమారుడు యశ్వంత్ దుర్మరణం



నేటిధాత్రి, మొగుళ్లపల్లి:

హైదరాబాద్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మొగుళ్లపల్లి మండలంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు బీటెక్ విద్యార్థులను మరో బైక్ వెనుక నుంచి ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం కొరికిశాల గ్రామానికి చెందిన దానబోయిన యశ్వంత్ (20), బద్దంపల్లి గ్రామానికి చెందిన జిల్లెల రాహుల్ హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కళాశాలలో బీటెక్ చదువుతున్నారు. వీరిద్దరూ ఆదివారం అర్ధరాత్రి ఒకే బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. దీంతో వారి బైక్ అదుపుతప్పి బోల్తాపడింది.

ఈ ప్రమాదంలో కొరికిశాల మాజీ సర్పంచ్ దానబోయిన రాములు

ప్రజాస్వామ్య పరిరక్షణ మహాపాదయాత్రకు ములుగు బీజేపీ శ్రేణుల మద్దతు

అమిత్ షా పాల్గొన్న కార్యక్రమానికి జిల్లా నాయకులు, కార్యకర్తల తరలింపు



నేటిధాత్రి, ములుగు టౌన్:

హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్న ప్రజాస్వామ్య పరిరక్షణ మహాపాదయాత్రకు మద్దతుగా ములుగు జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం' అనే నినాదంతో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ములుగు జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరికొండ బలరాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్య జవహర్‌లాల్, భూక్య రాజునాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, జిల్లా నాయకులు అల్లె శోభన్, భర్తాపురం నరేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మాదరి శ్రీకాంత్, తాడ్వాయి మండల అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మణ్, పర్రెం రఘు, రెడ్డి శ్రీను, వెంకటాపూర్ మండల బీజేవైఎం అధ్యక్షుడు సోనా సింగ్ తదితరులు హైదరాబాద్‌కు వెళ్లి మహాపాదయాత్రలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిరికొండ బలరాం మాట్లాడుతూ.. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న విమర్శలు ప్రజల్లో అనవసరమైన అపోహలకు తావిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్య వ్యవస్థలు, ఎన్నికల ప్రక్రియ, న్యాయవ్యవస్థలపై వస్తున్న రాజకీయ విమర్శలను వాస్తవాలతో ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఓటరు జాబితాల ప్రక్షాళన ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అంశమని, ఈ ప్రక్రియపై ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రచారాన్ని వాస్తవాల ఆధారంగా ఎదుర్కోవాలని అన్నారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై ప్రజలకు నమ్మకం కల్పించడం, వాటి గౌరవాన్ని కాపాడటమే మహాపాదయాత్ర లక్ష్యమని తెలిపారు.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్న మహాపాదయాత్రకు ములుగు జిల్లా నుంచి నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లి తమ మద్దతు తెలిపారని సిరికొండ బలరాం వెల్లడించారు.

చిల్లర కాంటాలతో పత్తి రైతులను దోచుకుంటున్న మధ్య దళారులు

- పత్తి ధరల వ్యత్యాసంతో రైతులకు తీవ్ర నష్టం
- మార్కెట్లో వే బ్రిడ్జిలు పనిచేయకపోవడం సిగ్గుచేటు
- పత్తి క్వింటా 12వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలి
- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్
- ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్ సందర్శన, మార్కెట్ సమస్యలపై వినతి



వరంగల్ జిల్లా ప్రతినిధి,నేటిధాత్రి:

గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి, మార్కెట్లో ధరల వ్యత్యాసాన్ని తగ్గించి పత్తి పండించిన రైతులను నష్టపోకుండా చర్యలు చేపట్టాలని అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అలాగే పత్తి క్వింటాకు 12 వేల రూపాయల మద్దతు ధర ప్రకటించాలన్నారు. ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రతినిధి బృందం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ సందర్శించి మార్కెట్లో రైతులు తీసుకువచ్చిన పత్తి ధరలు రైతుల ఇబ్బందులు జరుగుతున్న మోసాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా పత్తి పంట విస్తీర్ణం దిగుబడి తగ్గిందని అదే కోవలో రాష్ట్రంలో 49 లక్షల ఎకరాలు పత్తి పంట వేసిన ఎకరానికి నాలుగు ఐదు క్వింటాలకు మించి ఉత్పత్తి రావడంలేదని ఇలాంటి పరిస్థితుల్లో పత్తికి మంచి డిమాండ్ ఏర్పడిందని ఇలాంటి పరిస్థితుల్లో పత్తి ధర పెరగాల్సింది పోయి తగ్గించుకుంటూ వస్తున్నారని అన్యాయమని అన్నారు. మరోవైపు ఆసియాలోనే అతిపెద్ద రెండో మార్కెట్ ఎనుమాములలో ఈ సీజన్లో ఇతర మార్కెట్లలో పోల్చితే ఒక్కసారి కూడా పై రేట్ పలకకపోవడం దారుణం అన్నారు. జెండా పాట పేరుతో కొద్దిమంది రైతుల పత్తికి జెండా పాట వర్తింపజేసి మిగతా రైతాంగానికి క్వింటాకు ఐదు నుంచి 600 వరకు తగ్గించి కొనుగోలు చేయడం అన్యాయం అన్నారు. మార్కెట్లో 4 వే బ్రిడ్జి కాంటాలు ఉన్న పనిచేయకపోవడం దేనికి సంకేతం అన్నారు. లూజుగా వాహనాల్లో తీసుకువచ్చే పత్తిని మార్కెట్లో ధర నిర్ణయించినప్పటికీ బయట తూకం వేయడం మార్కెట్లో నిర్ణయించడం తగ్గించడం దారుణం అన్నారు.

గ్రామాల్లో మధ్య దళారులు పత్తి రైతులను మభ్యపెట్టి మార్కెట్ ధర కన్నా తక్కువకు పత్తిని కొనుగోలు చేస్తూ తూకంలో మోసం చేస్తూ దోచుకుంటున్న మార్కెట్ యంత్రాంగం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా తక్షణమే గ్రామాల్లో చిల్లర కాంటాలను అరికట్టి ధరల వ్యత్యాసాన్ని తొలగించి జెండా పాట రైతులందరికీ వర్తింపజేసి మార్కెట్లో రైతులకు కార్మికులకు నాణ్యమైన ఉచిత భోజనాన్ని అందించి కనీస మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండించిన పత్తికి క్వింటా 12వేల రూపాయల కనీస



మద్దతు ధర నిర్ణయించి రైతులను ఆదుకోవాలని కోరారు.

అనంతరం సమస్యలతో కూడిన మెమోరాండాన్ని మార్కెట్ చైర్మన్ శ్రీమతి ఎర్ర ప్రియాంక మరియు మార్కెట్ కార్యదర్శి నిషాని శ్రీనివాస్ లకు ఇచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి కుసుంబ బాబురావు,రాష్ట్ర నాయకులు సింగతి సాంబయ్య జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్,ప్రజా సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు వంగల రాగసుధ, గద్దం నాగార్జున,ముక్కెర రామస్వామి,మాస్ సావిత్రి, మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య,ఏఐకేఎఫ్ జిల్లా నాయకులు ఐతం నాగేష్, మహమ్మద్ ఉస్మాన్,మంద భద్రయ్య,గోనె రామచంద్రు రైతులు పాల్గొన్నారు.

వనపర్తి లో రోడ్ల విస్తరణ కు అఖిలపక్షం మద్దతు

ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ యాదవ్ !



వనపర్తి: నేటిధాత్రి:

వనపర్తి జిల్లా కేంద్రంలో వివేకానంద చౌరస్తా నుండి రాజావారి బంగ్లా పెబ్బేరు రోడ్డు ఎన్నో ఏళ్ళ గా పెండింగులో ఉన్న రోడ్డును వెడల్పు పనులకు అఖిలపక్ష ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు ఇస్తామని వనపర్తి జిల్లా అఖిల పక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డాక్టర్ సతీష్ యాదవ్ విలేకరుల కు తెలిపారు

వనపర్తి అభివృద్ధి పేరుతో ప్రజల హక్కులను కాలరాస్తూ న్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు

ఈసందర్భంగా. రోడ్డు విస్తరణ పనులను సోమవారం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు పరిశీలించారు ఇరుకుగా ఉన్న రోడ్డు వెడల్పు చేయాలనే నిర్ణయాన్ని వనపర్తి ప్రజలు అందరూ స్వాగతిస్తున్నారని, అందుకు వ్యాపారులు కూడా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని సతీష్ యాదవ్ తెలిపారు యజమానుల తో స చర్చించి వారిని ఒప్పించి రోడ్డు కటింగ్ నిర్మాణం పనులు తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సతీష్ యాదవ్ కోరారు ఈకార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వనపర్తి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ డా సతీష్ యాదవ్ బీఎస్పీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు కాంగ్రెస్ పార్టీ నేత వెంకటేశ్వర్లు రాజనగరము తెలుగుదేశం పార్టీ నేత కొత్త గొల్ల శంకర్ బిజెపి నాయకులు రవి, రామస్వామి శివకుమార్ తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారని సతీష్ యాదవ్ తెలిపారు

అధికారుల నిర్లక్ష్యం.. రోడ్డుపాలైన భగీరథ నీరు!

యూజీడీ పనుల్లో పగిలిన పైప్‌లైన్.. కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంపై కాలనీవాసుల ఆగ్రహం





- అధికారుల నిర్లక్ష్యం కోదాడ 16వ వార్డులో వృధాగా ప్రవహించిన మిషన్ భగీరథ నీరు!
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో ఇంజనీరింగ్ లోపం
- ఇష్టానుసారంగా రోడ్ల తవ్వకాలు.. పగిలిన పైప్ లైన్లు
- గంటల తరబడి రోడ్లపైనే కృష్ణమ్మ.. కాలనీవాసుల తీవ్ర అగ్రహం



ఇంజనీరింగ్ పర్యవేక్షణ ఉంటే పైప్ లైన్ ఎందుకు పగులుతుంది? కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యానికి అధికారులు ఎందుకు పచ్చ జెండా ఊపుతున్నారు? కాలనీ వాసుల ప్రశ్న.

కోదాడ, నేటిధాత్రి:

మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు (నయా నగర్)లో అధికారుల సమన్వయ లోపం,కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ యూజీడి పనుల నిమిత్తం జెసిబీ డ్రిల్లింగ్ మిషన్ తో సిమెంట్ రోడ్లను ఇష్టానుసారంగా పగలగొడుతుండటంతో కింద ఉన్న మిషన్ భగీరథ తాగునీటి పైప్ లైన్ పూర్తిగా ధ్వంసమైంది.

గంటపాటు రోడ్లపైన ప్రవహించిన భగీరథ నీరు:

సోమవారం ఉదయం సుమారు ఎనిమిది గంటల ప్రాంతంలో నయా నగర్ కాలనీకి మిషన్ భగీరథ తాగునీటిని విడుదల చేశారు. అయితే అప్పటికే డ్రైనేజీ పనుల కోసం డ్రిల్ చేసిన చోట పైప్ లైన్ పగిలిపోవడంతో.. ఉదయం సరఫరా అయిన తాగు నీరు అంత దాదాపు గంటపాటు వృధాగా రోడ్లపై, డ్రైనేజీ గుంతల్లో ప్రవహించింది. దీంతో కాలనీ వీధిలో జలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

ఇంజనీరింగ్ అధికారులు ఏమైనట్టు..?

సాధారణంగా ఇలాంటి భూగర్భ పనులు చేపట్టే ముందు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు వాటర్ పైప్ లైన్లు ఎక్కడ ఉన్నాయో ముందస్తుగా మ్యాపింగ్ చేసి కాంట్రాక్టర్లకు దిశా నిర్దేశం చేయాలి. కానీ, ఎటువంటి ముందస్తు ప్రణాళిక లేకుండా, అధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు మండిపడుతున్నారు.

ప్రజాధనం వృధా.. ప్రజల ఆగ్రహం:

ఒకవైపు తాగునీటి కోసం కాలనీవాసులు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల లీటర్ల కొద్ది శుద్ధి చేసిన తాగునీరు వృధా కావడంపై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా దానంతో నిర్మించిన పైప్ లైన్లను ఇలా నిర్లక్ష్యంగా ధ్వంసం చేస్తూ ప్రభుత్వ సొమ్మును వృధా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమన్వయంతో పనులు జరిగేలా చూడాలని నష్టపోయిన పైప్ లైన్ కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.



- నకిలీ హిందుత్వంతో రాజకీయాలు.. రాహుల్ ప్రధాని కాకూడదనే యజ్ఞాలు చేస్తున్నారా?
- అంబేద్కర్‌ను అవమానించిన వారే రాజ్యాంగ పరిరక్షణ యాత్రలు చేయడం విడ్డూరం
- రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ప్రశ్నించే అర్హత మీకుందా? అంటూ సూటి ప్రశ్న

మోడీ, అమిత్ షాలపై రాయపురం సాంబయ్య తీవ్ర విమర్శలు

వరంగల్, నేటిధాత్రి:

ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు నకిలీ హిందుత్వంతో రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు రాయపురం సాంబయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి కాకూడదనే ఉద్దేశంతో యజ్ఞాలు, యాగాలు చేస్తున్నారా అంటూ ప్రశ్నించారు.

పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను అవమానించిన వారే ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షిస్తామంటూ యాత్రలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. గత 12 ఏళ్లుగా దేశంలోని అనేక వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ, రాజ్యాంగ వ్యవస్థలను నీరుగారుస్తున్నారని ఆరోపించారు. ఓటు చోరీ ద్వారా శాశ్వతంగా అధికారంలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

రాహుల్ గాంధీని విదేశాలతో ముడిపెట్టి రాజకీయాలు చేయడం తప్ప బీజేపీ నాయకులకు మరేదైనా చేతనవుతుందా అని సాంబయ్య ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నాయకత్వ లక్షణాలు లేవని విమర్శించే వారికి అసలు ఆయనను ప్రశ్నించే నైతిక హక్కు ఉందా అని నిలదీశారు. దేశం కోసం రాహుల్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను మరవొద్దని సూచించారు.

అధికారంలో ఉన్నవారే దుర్మార్గానికి ఒడిగడుతూ విష ప్రచారాన్ని ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. భారత ప్రజలు శివభక్తులని, శివుడు కులం, మతం, ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా అందరికీ అభయం ఇచ్చే దేవుడని సాంబయ్య పేర్కొన్నారు. అలాంటి సమానత్వంతో కూడిన పరిపాలనను దేశ ప్రజలకు అందించడమే రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని స్పష్టం చేశారు.

గంద్ర వ్యాఖ్యలకు రఫీ కౌంటర్

కరువు తెచ్చింది కాంగ్రెస్ కాదు.. బీఆర్ఎస్ పాలనే!

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం.. మహమ్మద్ రఫీ ధీమా



మొగుళ్లపల్లి, నేటిధాత్రి:

మొగుళ్లపల్లి మండల బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గంద్ర వెంకటరమణారెడ్డి చేసిన వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ తీవ్రంగా ఖండించారు. "ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు" అంటూ గంద్ర చేసిన వ్యాఖ్యలు అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు.

కాంగ్రెస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో రఫీ మాట్లాడుతూ.. పదేళ్లపాటు అధికారంలో ఉండి భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వెనుకబడేలా చేసింది బీఆర్ఎస్ పార్టీయేనని విమర్శించారు. తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన ఘనత కూడా బీఆర్ఎస్‌కే దక్కుతుందని ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మొగుళ్లపల్లి మండలానికి ఏం అభివృద్ధి చేశారో గంద్ర వెంకటరమణారెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజలు తమను ఎందుకు ఓడించారో బీఆర్ఎస్ నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యలపై మాట్లాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేయడం తగదని అన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని రఫీ పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక భారాన్ని సరిదిద్దుకుంటూనే సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తోందని అన్నారు.

ఎమ్మెల్సీలో కాంగ్రెస్‌దే విజయం

హైదరాబాద్--రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని మహమ్మద్ రఫీ ధీమా వ్యక్తం చేశారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగ యువతకు న్యాయం జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 72 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉపాధి భద్రత కల్పించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ఉద్యోగ కల్పన చర్యలను చూసి పట్టభద్రులు, నిరుద్యోగ యువత కాంగ్రెస్ వైపు నిలుస్తున్నారని అన్నారు.

రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, జిల్లా నాయకులు మండల రవీందర్, నడిగోటి రాములు, కల్లపల్లి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంద సాంబయ్య, నాయకులు మల్సాని రాజేశ్వరరావుతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై

చర్యలు తీసుకోవాలి

పజావాణిలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



భూపాలపల్లి, నేటిధాత్రి:

టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామ శివారులో ఉన్న చెరువులో మట్టిని తీసిన వారిపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు.

ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో టేకుమట్ల తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. పగిడిపల్లె గ్రామ శివారులోని చెరువులో మట్టిని తీసి తరలించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు. చెరువులు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమైనవని, వాటి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. చెరువులో మట్టిని అనుమతులు లేకుండా తీసినట్లయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మట్టి తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, అధికారుల పర్యవేక్షణపై విచారణ చేపట్టాలని అధికారులను కోరారు.

ప్రభుత్వ చెరువుల పరిరక్షణకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మారపల్లి మల్లేష్, రామ్ రామ్ చందర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మండల కార్యదర్శి అంబాల అశ్వద్ధామ పాల్గొన్నారు

పరకాల మీ సేవ కేంద్రాలపై ప్రజల ఆరోపణలు!

నిర్వాహకుల తీరుపై అసంతృప్తి.. సేవలు మెరుగుపరచాలని ప్రజల డిమాండ్!

పరకాల,నేటిధాత్రి:

ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయాల్సిన మీ సేవ కేంద్రాలపై పరకాల పట్టణంలో ప్రజల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతోంది.వివిధ ప్రభుత్వ ధ్రువపత్రాలు,ఇతర సేవల కోసం కేంద్రాలకు వస్తున్న ప్రజలకు నిర్వాహకుల నుంచి సరైన సమాధానాలు లభించడం లేదని పలువురు ఆరోపిస్తున్నట్లు తెలుస్తోంది.

అడిగితే విసుగ్గా సమాధానాలు చెబుతున్నారట!

మీ సేవ కేంద్రాలకు వచ్చే ప్రజలు తమ దరఖాస్తుల వివరాలు,అవసరమైన పత్రాలు,సేవల స్థితిగతుల గురించి అడిగినప్పుడు నిర్వాహకులు సరిగా సమాధానాలు చెప్పడం లేదని,విసుగ్గా మాట్లాడుతున్నారని ఆరోపణలు



వినిపిస్తున్నాయి.ప్రభుత్వ సేవల కోసం వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు,వారికి అవసరమైన సమాచారాన్ని స్పష్టంగా అందించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.పరకాల మీ సేవ కేంద్రాల్లో ప్రజలకు అందుతున్న సేవలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.కేంద్రాలను పరిశీలించి,నిర్వాహకుల పనితీరుపై విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందిస్తూ సేవలను మరింత మెరుగుపరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు మన బాధ్యత

ప్రజాస్వామ్య బలోపేతానికి ముందుకు రావాలి



నర్సంపేట, నేటిధాత్రి:

ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి పట్టభద్రుడూ తన ఓటు హక్కును నమోదు చేసుకోవడమే కాకుండా, దాన్ని వినియోగించుకోవడం ప్రాథమిక బాధ్యత అని పట్టణ ఎంఎల్ఎస్ ఎన్నికల ఇంచార్జ్‌లు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డిలు పిలుపునిచ్చారు. నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్, ఎంఎల్ఎస్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రాడ్యుయేట్ ఎంఎల్ఎస్ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నెహ్రూ నగర్‌లో విస్తృతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్‌లు గోనె యువరాజు, రాయిడి దుష్యంత్ రెడ్డి నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ అర్హులైన పట్టభద్రులను నేరుగా కలిశారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, స్థలంలోనే అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించి నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టభద్రుల పాత్ర కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ 9వ వార్డు ఇంచార్జ్‌లు నాదెం నాగేశ్వర్, బండారి సంతోష్ పాల్గొన్నారు. వీరితో పాటు యువ నాయకులు బత్తిని వంశీ, సత్తు అశోక్, గోవర్ధన్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

- ఇంటింటికీ వెళ్లి గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియ
- కార్యక్రమంలో పాల్గొన్న నర్సంపేట నేతలు, కార్యకర్తలు..

వివాహ వార్షికోత్సవం సందర్భంగా

అన్నప్రసాద వితరణ

- సుబ్బారెడ్డి దంపతుల పెళ్లిరోజు.. యాదాద్రిలో అన్నదానం
- వడ్లోజు వెంకటేష్ (వైఎస్సార్) ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



యాదగిరిగుట్ట, నేటిధాత్రి :

శ్రీ వై.వి. సుబ్బారెడ్డి, శ్రీమతి స్వర్ణలతమ్మ దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పాదాల చెంత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వడ్లోజు వెంకటేష్ (వైఎస్సార్) ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.

సుబ్బారెడ్డి దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ యాదాద్రి క్షేత్రానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు, స్థానికులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా వడ్లోజు వెంకటేష్ మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య ఆశీస్సులు వై.వి. సుబ్బారెడ్డి, స్వర్ణలతమ్మ దంపతులపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. వారు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో కలకాలం జీవించాలని కోరుకున్నారు.

వారి వైవాహిక జీవితం మరింత అన్యోన్యంగా, ఆదర్శప్రాయంగా సాగాలని, కుటుంబ సభ్యులతో కలిసి నిండు నూరేళ్లు ఆనందంగా జీవించాలని ఆకాంక్షిస్తూ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

దైవసన్నిధిలో శుభసందర్భాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మించిన సేవ మరొకటి లేదనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

పేదల గుడిసెలు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యమా

ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ మాదాసి సురేష్, సామాజిక వేత్త కేడల ప్రసాద్, జనసేన నేత పద్మజాదేవి!

కాజీపేట, నేటిధాత్రి:

పేదల గుడిసెలు కూల్చివేయడమే ఇందిరమ్మ రాజ్యమా? సంపన్న కాలనీలో పేదవర్గాలకు నివసించే హక్కు లేదా అని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, మహాత్మ జ్యోతిరావు ఫూలే సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ పటేల్, జనసేన పార్టీ పరకాల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ పద్మజాదేవి ప్రశ్నించారు. ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కాజీపేటలోని వైయస్సార్ నగర్ గుడిసెలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాజీపేట వైఎస్సార్ నగర్ లో సర్వే నంబర్ 70,71,72,73 లలో సుమారు 150 పేద కుటుంబాలలు గత మూడు దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారని వీరికి ఇంటి నెంబర్లతో పాటు ఆధార్, ఓటర్, రేషన్ కార్డులలు కూడా ఉన్నాయని, అయినప్పటికీ కొంతమంది అధికార పార్టీ నాయకులు ఈ భూములపై కన్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్సార్ నగర్ కు చెందిన పేదలకు రాజ్యాంగం కల్పించిన నివసించే హక్కును ప్రభుత్వం హరిస్తుందని విమర్శించారు.



అనేక ఏళ్లుగా నివసిస్తున్న 150 కుటుంబాలను తొలగించకుండా ఇదే స్థలంలో వీరికి పట్టాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి ఈ భూముల కబ్జాకు ప్రయత్నిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

పేదలకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శనిగరపు లక్ష్మి,నీరటి పావని, జానపట్ల మంజుల, జానపట్ల శిరీష,ఎండి అఫ్జల్ , ఎండి నికత్, ఎండి నజీమా, సంబారి రుక్మమ్మ, గుండ్రాతి భాగ్యలక్ష్మి, ఎండి రఫీయా, రాపర్తి ధనలక్ష్మి, చిలగాని ధనలక్ష్మి , ఓర్సు శంకరమ్మ, పూల లావణ్య, నీరటి పుష్ప, రాజగోపాల రేణుక, శనిగరపు సతీష్, ఓర్సు కొమురయ్య,నీరటి ఏలియా, ఎండి రజాక్ తదితరులు పాల్గొన్నారు.

గుండాలలో గుట్కా దందా.. నిఘా ఎక్కడ

గ్రామీణ ప్రాంతాల్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు

గుండాల,నేటిధాత్రి:

గ్రామాల్లో గుట్కా దందా గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతోంది. ప్రభుత్వం నిషేధించిన పొగాకు ఉత్పత్తులు కొందరి చేతుల్లోకి చేరి రహస్యంగా విక్రయాలు సాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. చిన్న చిన్న దుకాణాలు, పాన్ షాపులు కేంద్రాలుగా చేసుకుని ఈ వ్యాపారం నడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువతే లక్ష్యంగా వ్యాపారులు గుట్కా ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నారని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో కూడా కొన్ని చోట్ల విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.అధికారులు అప్పుడప్పుడు తనిఖీలు నిర్వహించి గుట్కా నిల్వలను స్వాధీనం చేసుకుంటున్నా, అక్రమ విక్రయాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడటం లేదని ప్రజలు అంటున్నారు. సరఫరా చేసే వ్యక్తులపై, విక్రయించే దుకాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.గుట్కా వినియోగం వల్ల నోటి క్యాన్సర్, దంత సమస్యలు, ఇతర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. యువత ఈ వ్యసనానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. గ్రామాల్లో జరుగుతున్న అక్రమ గుట్కా విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999